తీన్మార్
తెలుగు దినపత్రిక

## వాగ్బాణాలే - జవాబు లేదు

ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంభాషణా చతురు డు. పదప్రయోగాలతో, వాగ్బాణాలతో ప్రతిపక్షాలను నోరెత్తనీయకుండా చేస్తున్నారు. ఎక్కడ ఏ పదం ఉప యోగించాలో, ఏ ఉపమానాన్ని వాడాలో ఆయనకు బాగా తెలుసు.ఇందుకు ఎన్నో ఉదాహరణలు. తాజాగా, అదానీ వ్యవహారంలో ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టేందుకు ఆయన ప్రతిపక్షాలు విసిరే బురదలోనూ కమలం వికసిస్తుందంటూ సెటైర్ వేశారు.ఇది వినడానికి ఎంతో సొంపుగా ఉంది. లాజికల్‌గా ఉంది. నైతికంగా మాత్రం నిలబడదు. తన ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణ లకు సూటిగా సమాధానం చెప్పకుండా యూపీఏ కాలం నాటి కుంభకోణాలను ఏకరవు పెట్టి ప్రతిపక్షాల నోళ్ళు మూయించేందుకు ప్రయత్నించారన్న అభిప్రాయం అందరిలోనూ వ్యక్తం అవుతోంది. యూపీఏ పాలనలో స్పెక్ట్రమ్, బొగ్గు కుంభకోణాలపై ఆరోపణలు, ప్రత్యారోప ణలతో పార్లమెంటు రోజుల తరబడి వాయిదా పడింది. ఇప్పుడు అదానీ వ్యవహారం పార్లమెంటును రోజుల తరబడి కుదిపేస్తోంది. ప్రధాని ప్రస్తావించిన యూపీఏ కాలం నాటి కుంభకోణాలపై విదేశీ సంస్థల నుంచి మాట పడలేదు.అదానీ నడిపిన వ్యవహారాన్ని గురించి అమె రికాకి చెందిన పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ వ్యాఖ్యాని స్తూ జాతీయవాదం ముసుగులో కోట్లాది విలువైన షేర్ల ను మసిపూసి మారేడు కాయ చేశారంటూ వ్యాఖ్యానిం చింది. యూపీఏ హయాంలో వెలుగు చూసిన కుంభ కోణాల సందర్భంగా ఏ విదేశీ సంస్థా ఈ మాదిరి వ్యాఖ్య చేయలేదు. స్పెక్ట్రమ్ కుంభకోణంలో యూపీఏ ప్రధాన భాగస్వామ్య పక్షానికి చెందిన డిఎంకె నాయకుడు రాజా నూ, ఆనాటి డిఎంకె అధ్యక్షుడు కరుణానిధి కుమార్తె, పార్లమెంటు సభ్యురాలు కనిమొళిని జైలులో పెట్టారు. యూపీఏ హయాం నాటి కుంభకోణాలు కేవలం జాతీ య స్థాయిలోనే ప్రభుత్వం ప్రతిష్టను మంటగలపగా, ఇప్పటి అదానీ వ్యవహారం అంతర్జాతీయ స్థాయిలో ప్రభుత్వప్రతిష్టను మసకబార్చింది. దీనిని గురించి ప్రతి పక్షాలు ప్రస్తావించినప్పుడు ప్రధానమంత్రి కనీసం మాట మాత్రంగానైనా సమాధానం చెప్పలేదు. కాంగ్రెస్ హయాంలో జరిగిన కుంభకోణాల గురించి ఆయన ఇదే సభలో ఇదే స్థానంలోఉండి ఎన్నిసార్లు ఎండగట్టారో నిరంతర వార్తా స్రవంతులను వీక్షిస్తున్న వారికి తెలుసు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగానికి కృతజ్ఞతలు తెలియజేసే అవకాశాన్నీ,సమయాన్నీ ఆయన తన ప్రభుత్వం చేసిన మంచి పనులకు, ప్రతిపక్షాలపై విమర్శలకే ఎక్కువ వినియోగించారు. రాజ్యాంగంలోని 356వఅధికరణాన్ని విని యోగించి రాష్ట్ర ప్రభుత్వాలను కాంగ్రెస్ ప్రభుత్వం పడగొట్టిందంటూ మోడీ వెల్లడించి న గణాంకాల వివరాలను ఎవరూ కాదనడం లేదు. అయితే, 8 రాష్ట్రాల్లో బీజేపీయేతర ప్రభుత్వాలను ఫిరా యింపుల ద్వారా పడగొట్టింది తమ ప్రభుత్వ హయాం లోనేనన్న సంగతిని విస్మరించారు. అవినీతి విషయం లో తమ ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తోందం టూ మోడీ చెప్పుకొచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అవినీతి గురించి మీడియాలో రోజూ కథనాలు వస్తున్నా యి. కర్నాటకలో సాక్షాత్తూ మంత్రులే పనుల్లో కమిషన్ డిమాండ్ చేయడం వల్ల ఇద్దరు కాంట్రాక్టర్లు ఆత్మహత్య లు చేసుకున్న ఘటనలకు ప్రధాని ఏంసమాధానం చెబు తారు. అసోంలో, త్రిపురలో అవినీతి ఆరోపణల కారణంగానే ముఖ్యమంత్రులను మార్చాల్సి వచ్చింది. అంత మాత్రాన కాంగ్రెస్ అవినీతినీ,యూపీఏ భాగస్వామ్య పక్షాల అవినీతినీ ఎవరూ సమర్ధించరు. కానీ, అవినీతి విషయంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని ప్రజ లు బాహాటంగా చెప్పుకుంటున్నారు.కరోనా నిరోధక వ్యాక్సిన్ల తయారీ, పంపిణీ గురించి ప్రధానమంత్రి పదే పదే చెబుతున్నారు.రెండు వ్యాక్సిన్ల తయారీ యూనిట్ల కు యూపీఏ హయాం లోనే బీజాలు పడ్డాయి. విదేశాలకు వ్యాక్సిన్లు సరఫరా చేయడంలో మోడీ చొరవ చూపడం వల్లనే ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం భారత్‌ని ప్రశంసిం చింది పొరుగుదేశాలు, మిత్ర దేశాలు కష్టాల్లో ఉన్నప్పు డు ఆదుకోవడం అనేది యూపీఏ హయాంలోనూ జరిగింది.అలాంటివి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా క్రమానుగతంగా జరిగిపోతూ ఉంటాయి. కుంభకోణాల పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు కాంగ్రెస్ హయాంలో జరిగింది. బోఫోర్స్ కుంభకోణంపై ఆనాటి కేంద్ర మంత్రి శంకరానంద నేతృత్వంలో జేపీసీని ఏర్పా టు చేయడం జరిగింది. అదానీ వ్యవహారంపై జేపీసీని ఏర్పాటు చేయమన్న ప్రతిపక్షాల డిమాండ్‌ని ఆమోదిం చేందుకు మోడీ ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోంది. వాదనా పూర్వకంగా తీసుకుంటే ఇలాంటివి ఎ న్నో ఉన్నా యి. ప్రతిపక్షాల డిమాండ్లకు స్పందించడం ప్రభుత్వం ధర్మం. అందుకు విరుద్ధంగా ఏవేవో చెప్పుకుంటూ పోవ డం తప్పించుకోచూడటమే. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలకు ప్రధానమంత్రి సూటిగా సమాధానాలు చెప్ప లేదు. ఎదురుదాడితోనే తన ప్రసంగాన్ని ముగించారు. అందుకే, హిందూసేన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేయడం ఆశ్చర్యాన్ని కలిగించలేదు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇరవై ఏళ్ళ క్రితం గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చోటు చేసుకున్న ఘటనలపై బీబీసీ డాక్యుమెంటరీని రూపొం దించింది. అది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందంటూ ఫిర్యాదులు రావడంతో ఆ డాక్యు మెంటరీ ప్రదర్శనను కేంద్రం నిషేధించింది.దానిపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు ఇచ్చింది.అది వేరే విష యం. ఒక ప్రత్యేక కార్యక్రమంపై నిషేధం విధించాలని కోరడం వేరు, అసలు ఆ సంస్థ ప్రసారాలనే నిషేధించాల ని కోరడం వేరు. ఈ తేడాను సుప్రీంకోర్టు తీర్పు గుర్తు చేసి నట్టు అయింది. ప్రపంచ వ్యాప్తంగా బీబీసీకి ఉన్న ప్రాము ఖ్యత, గుర్తింపును దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు హిందూసేన అధ్యక్షుడు విష్ణు గుప్తా దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. నిజానికి ఇది మతంతో సంబం ధం ఉన్న డాక్యుమెంటరీ కానే కాదు. ఆనాటి ఘటనల గురించి నేటి తరం వారికి గుర్తు చేయడమే ఆ సంస్థ ఉద్దే శ్యం కావచ్చు.అయితే,జస్టిస్ సంజయ్ ఖన్నా, జస్టిస్ సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం పిటిషనర్ వాదన పూర్తిగా అసంబద్ధమని స్పష్టం చేస్తూ,ఇలాంటి పిటిషన్ ల వల్ల కోర్టు సమయం వృధా అవుతోందని పేర్కొంది. ఇలాంటి పిటిషన్లపై సుప్రీంకోర్టు అసహనాన్ని వ్యక్తం చేయడం ఇదిమొదటి సారి కాదు.ప్రజాప్రయోజనం లేని అంశాలపై ప్రజాప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలు చేయడం ఈ మధ్య అలవాటైందని ఆ మధ్య సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తులు నిర్వహిం చిన పదవి కాలంలో జరిగిన సంఘటనల గురించి ప్రస్తా విం చడం వల్ల వివరాలను తెలియజేయాల్సిందిగా కేంద్రానికి కోర్టు నోటీసులు ఇచ్చింది.మోడీ-ద క్వెశ్చన్ పేరుతో తీసిన ఈ డాక్యుమెంటరీ ప్రసారాన్ని నిషేధించడంపై కోర్టు స్పందించి ఈ నోటీసులు జారీ చేసింది.

# చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణం పనులకి శంఖుస్థాపన

- రెండున్నర కోట్ల రూపాయల నిధులు మంజూరు
- శంఖుస్థాపకులు మంత్రి హరీష్ రావు,
- ముఖ్య అతిథిలుగా జగదీష్ రెడ్డి
- హాజరైన రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి
- సభాధ్యక్షులు గా ఎమ్మెల్యే చిరుమర్తి





భువనగిరి జిల్లా ప్రతినిధి (తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లాలోని రామన్నపేట పట్టణ కేంద్రంలో గల ప్రాచీన కాలం నాటి చెన్నకేశస్వామి దేవాలయానికి పునర్నిర్మాణం కి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంజూరు చేయించిన పనుల కోసం రెండున్నర కోట్ల రూపాయల నిధులతో చేపట్టబోయే పనులను గురువారం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి లు కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మహేందర్ కుమార్, ఇంఛార్జి ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి లతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల కాలం నాటి ఈ దేవాలయానికి పునర్నిర్మాణం చేపట్టడం రామన్నపేట పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నామని, నిధులు కేటాయించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు, శంఖుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొదాసు శిరీష పృథ్వీరాజ్, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం, జెడ్పీటీసీ పున్నా లక్ష్మి జగన్మోహన్, ఆలయ అర్చకులు రవి కుమార చార్యులు, కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, సభ్యులు గోదాసు సుగ్రీవులు, కొంపల్లి విద్యనందం, కొంపల్లి సుమలత సురేష్, తాటికొండ సూర్యనారాయణ, వందన నాగభూషణం, కొత్తమాసు నవీన్, కొంపల్లి వెంకన్న, లెంకల బిక్షపతి, ఆకవరపు శ్రీనివాస్, కొంపల్లి సత్తయ్య, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- వంట-వార్పు తో నిరసన
- 19 రోజు కొనసాగిన సమ్మె





నల్లగొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): అంగన్వాడీ టీచర్స్ %డ% హెల్పర్స్ ని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు రూ 26 వేలు ఇవ్వాలని, అదనపు పని భారాన్ని తగ్గించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీమ్ పిలుపునిచ్చారు. శుక్రవారం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 19వ రోజు కొనసాగింది వంట వార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల మంది అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్ల సమస్యల పరిష్కారానికి అనేక రూపాలలో ఆందోళన నిర్వహించి నప్పటికీ ప్రభుత్వ స్పందించకపోవడంతో సమ్మె చేయాల్సి వచ్చిందని అన్నారు. గత 48 సంవత్సరాలకు పైగా అంగన్వాడీ కేంద్రాలలో పని చేస్తున్న టీచర్స్, హెల్పర్స్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, పని భారాన్ని పెంచుతూ, సంబంధం లేని పనులను కూడా అప్పగిస్తున్నదని అన్నారు. కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్ బెనిఫిట్స్ ఇవ్వాలని పదే పదే ప్రభుత్వాన్ని కోరుతూ అనేక సార్లు వినతిపత్రాలు ఇచ్చినా, దశల వారీ ఆందోళనలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, కర్ణాటక రాష్ట్రాలలో పై సౌకర్యాలు అమలు చేస్తున్నారని అన్నారు. గుజరాత్ రాష్ట్రం లో సుప్రీంకోర్టు చెప్పినట్లు గ్రాట్యుటీ చట్టం అమలు జరుగుతున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పై రాష్ట్రాలలో అమలు జరుగుతున్న ఏ సౌకర్యాలు అమలు చేయడం లేదని అన్నారు. అంగన్వాడి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అంగన్వాడీ యునియన్లతో జరిగిన సమావేశం లో ఇచ్చిన హామీలకు భిన్నంగా ప్రకటనలను చేశారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడీ వర్కర్ పేరుని టీచర్ గా మార్పు చేశారని, కానీ అంగన్వాడీ జీవితాల్లో ఏ మార్పు రాలేదనిఅన్నారు. తమిళనాడు, పాండిచ్చేరి, అస్సాం, కర్ణాటక రాష్ట్రాలలో అంగన్వాడీ లని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, హెల్త్ కార్డ్ లను ఇచ్చారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లో పని చేస్తున్న అంగన్వాడీ సమస్యలపై పరిష్కారానికి సమ్మె చేస్తున్న సంఘాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుగు లక్ష్మీనారాయణ సమ్మె శిబిరానికి వచ్చి మద్దతు తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెం పల్లి సత్తయ్య,ఐ ద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, సలివొజు సైదాచారి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి, నల్లగొండ ప్రాజెక్టు నాయకురాలు పాదూరి లక్ష్మి, ప్రకృతాంబ, మణిరూప, కళ్యాణి, రేణుక, ప్రమీల, వాణి, నాగమణి, యాదమ్మ, సముద్రమ్మ , జ్యోతి, సరితా, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఏపి తరహాలో 21 వేల వేతనాలు ఇవ్వాలి

- అక్టోబర్ 8 నుండి నిరవధిక సమ్మె
- కమిషనర్ కు సమ్మె నోటీస్




నల్లగొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): ధనిక రాష్ట్రం తెలంగాణలో మున్సిపల్ కార్మికులకు ఆంధ్రప్రదేశ్ తరహాలో 21 వేల వేతనం అమలు చేయాలని ఉద్యోగ భద్రత ఇతర అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 8 నుండి చేస్తున్న నిరవధిక సమ్మె నోటీసులు నల్లగొండ మున్సిపల్ కమిషనర్ రమణాచారికి అందజేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ లు 13 మున్సిపల్ కార్పొరేషన్ లు మరియు 142 మున్సిపాలిటీలలో 65 వేల మంది కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్ పై తదితర పద్ధతులలో పారిశుద్ధ్యం పార్కులు హరితహారం ఇంజనీరింగ్ వాటర్ వర్క్స్ స్ట్రీట్ లైటింగ్ విభాగాలలో పారిశుద్ధ్య కార్మికులు, డ్రైవర్లు, ఎలక్ట్రిషన్లు, పంప్ ఆపరేటర్స్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, శానిటరీ జవాన్లు, ఎఫ్ఎస్సీలుగా పనిచేస్తున్నారు. సంవత్సరాల తరబడి విధులను నిర్వహిస్తూ వివిధ కేటగిరీలలో పనిచేస్తున్నారు వీరికి పని భద్రత లేదని, సరైన వేతనాలు అమలు కావడం లేదని ఆరోపించారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఒకే రకమైన పనులు చేస్తున్న వారి మధ్య వేతన వ్యత్యాసాలు ఉండరాదని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తీర్పునిచ్చింది జిహెచ్ఎంసి కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం ఇవ్వాలని రాష్ట్ర హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కోర్టులు చెప్పినా ముద్దు నిద్రపోతుందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణలో మున్సిపల్ కార్మికులకు 21 వేల వేతనం తక్షణమే అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రెండవ పిఆర్సి కమిషన్ సిఫారసులు చేయబోయే మధ్యంతర భృతి మున్సిపల్ కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ వారికి కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివారం, పండుగ సెలవులు, ఎనిమిది గంటల పని విధానాన్ని వాటర్ వర్క్స్ కార్మికుల తో కలిపి అందరికీ వర్తింపజేయాలని, మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యత కింద స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని దాన సంస్కారాలకు రూ.30000/- ఇవ్వాలని డిమాండ్ చేశారు. వయసు మీరున కార్మికులను తొలగిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్ గా పది లక్షలు వారసులు లేని వారికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మహిళా కార్మికుల కన్వీనర్ పెరిక అంజమ్మ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, కోశాధికారి పాలడుగు వెంకటేశం, ఉపాధ్యక్షులు జీడిమెట్ల నరసింహ, సహాయ కార్యదర్శి పందుల లింగయ్య, నక్క సత్తయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వంట బందు చేసి సమ్మెకు కదలిన మధ్యాహ్న భోజన పథకం కార్మికులు

- పెండింగ్ బిల్లులు పెంచిన వేతనం ఖాతాలో జమ అయ్యే వరకు పోరాటం ఆగదు
- తుమ్మల వీరారెడ్డి





నల్లగొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులు గౌరవ ముఖ్యమంత్రి వేతనం పెంచుతున్నట్టు ప్రకటించిన నాటి నుండి ఏరియర్స్ తో సహా కలిపి చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం యూనియన్( సిఐటియు) పిలుపులో భాగంగా శుక్రవారం నల్లగొండ డిఇఓ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరవధిక సమ్మె- మహా ధర్నాకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు జిల్లావ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులు 1000 పాఠశాలల నుండి వంట బందు చేసి సమ్మెబాట పట్టినారని అన్నారు. ఇస్తామన్న వేతనానికి పోరాటం చేయవలసిన పరిస్థితి ఈ రాష్ట్రంలో దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు వేతనాల కోసం ఆందోళన పోరాటాలకు పిలుపునివ్వగానే బడ్జెట్ రిలీజ్ చేసినట్లు సర్క్యులర్లు ఇస్తున్నారని తీరా చూస్తే అవి కార్మికులు ఖాతాలోకి జమ కావడం లేదని పేపర్ వరకే పరిమితమైందని ఇప్పుడు కూడా అదే విధంగా చూపిస్తున్నారని అధికారుల మోసపూరితమైన మాటలకు మోసపోమని బిల్లులు వేతనాలు ఖాతాలో జమ అయ్యేంతవరకు పోరాటం ఆగదని ఎలాంటి పోరాటాల కైనా వెనకాడ బోమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి వేతనం పెంచుతున్నట్లు ప్రకటించి నేటికీ 18 నెలలు ముగిసిన ఇప్పటివరకు అతిగతి లేదని ఏరియర్స్ తో సహా చెల్లించాలని అన్నారు మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా ఇప్పుడున్న మేనుకే మెనూ చార్జి సరిపోవడం లేదంటే కొత్త మెనూ తెచ్చి వండి పెట్టమనడం కార్మికులపై పెనుబారం మోపడమే అని వెట్టిచాకిరికి పచ్చజెండా ఊపడం అన్నారు. మెనూ సరిపోవడం లేదని కార్మికులు అడిగితే తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని బెదిరింపులకు భయపడేది లేదని అలా బెదిరింపులకు పాల్పడితే పోరాటాలని ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. కార్మికులకు పథకం ప్రారంభ దిశలో ఇచ్చిన వంట పాత్రలు కావడం వలన పాత్రలకు చిల్లులు పడి ఉన్నాయని అక్కడక్కడా వంటషెడ్లు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే లేనిచోట వంట షెడ్లు, పాత్రలు లేని చోట పాత్రలు ఇవ్వాలని కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కాటన్ దుస్తులు డ్రెస్ కోడ్ గా ఇవ్వాలని కొత్తగా ప్రకటించిన మెనూకు బడ్జెట్ కేటాయించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జిని పెంచాలని అన్నారు. సాధ్యమైనంత త్వరగా కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం కార్మిక సంఘాలను చర్చలకు పిలవాలని అన్నారు. లేనిపక్షంలో కార్మిక లోకం ఆగ్రహానికి గురై ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హితువు పలికారు. యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ మాట్లాడుతూ పేద వర్గానికి సేవలందించే వారిపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపచేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు బిల్లులు రాక, అప్పులు తెచ్చి పెట్టలేకనే సమ్మెలోకి వెళ్లవలసి వచ్చిందని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి సహకరించాలని విద్యార్థులు తల్లిదండ్రులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె ఖరీమున్నీసా, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వరికుప్పల ముత్యాలు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు రాజ్యలక్ష్మి, మేడి సైదులు, పోలగాని యాదమ్మ, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, పానుగంటి లక్ష్మమ్మ, కిన్నెర సైదమ్మ, దొడ్డి ఆండాలు, అనుముల అలివేల, వట్టికోటి అంజమ్మ, రాయించు సైదమ్మ, గీత, కొప్పు మంగమ్మ, బొబ్బలి ఆండాలు, సునీత, దమయంతి ,ఇస్రాం అలివేలు, మహేశ్వరి, నాగమ్మ, మాణిక్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# 29న జరిగిన బహిరంగ సభలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**- సిరిసిల్ల, సిద్దిపేటతో పోటీపడి వనపర్తిని అభివృద్ధి చేస్తా**

**- ప్రతి ఎకరాకు సాగునీళ్లు**




వనపర్తి టౌన్, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): బహిరంగ సభలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రూ.22 కోట్లతో ఐటీ టవర్ నిర్మాణం, మీరిచ్చిన విజయానికి కృతజ్ఞతగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాను. వనపర్తి బహిరంగసభను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో వనపర్తిలో అనూహ్యమైన అభివృద్ధి, ఐటీ టవర్ నిర్మాణానికి జీఓ విడుదల చేసిన కేటీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. 75 వేల ఎకరాలకు నీళ్లిచ్చిన తర్వాతనే నామినేషన్ వేస్తానని మాటిచ్చి నిలబెట్టుకుని నామినేషన్ వేశాను. ఇప్పుడు లక్ష 25 వేల ఎకరాలకు సాగునీళ్లు తీసుకువచ్చాను, ప్రభుత్వ సహకారంతో అనేక విద్యాసంస్థలు తీసుకువచ్చాను. మీ ఆశీస్సులతో మరింత అభివృద్ధి చేస్తాను సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పై ప్రజా తిరుగుబాటు తప్పదు

**- మల్ రెడ్డి రంగారెడ్డి**

**- బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 (తీన్మార్ న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని, బీఆర్ఎస్ పై ప్రజా తిరుగుబాటు తప్పదని టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రాహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి చందు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన హయత్‌నగర్ ప్రాథమిక సహకార సంఘం సొసైటీ బ్యాంకు డైరెక్టర్ ముత్యాల రాజశేఖర్ రావు, పగడాల నగేష్, భానుచందర్‌లతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన నాయకులను, కార్యకర్తలను మల్‌రెడ్డి రంగారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో అవినీతి పాలనను అంతం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇబ్రాహీంపట్నం నియోజవక వర్గంలో అవినీతి, భూకబ్జాదారుడైన ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి ఓటమి తప్పదన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం జెడ్పీటీసీ భూపతిగళ్ళ మహిపాల్, అబ్దుల్లాపూర్ మెట్ జెడ్పీటీసీ బింగి దాస్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదులు ఆకుల ఆనంద్, దొంతరమోని రాజు, ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు గౌని బాలరాజు గౌడ్, సొసైటీ బ్యాంకు చైర్మన్ లక్ష్మణ్, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్ యాదవ్, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ అంజయ్య, జగన్ మోహన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నక్క రాజు గౌడ్, ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాంకాల కరుణాకర్, నాయకులు సోప్పరి రవికుమార్, చింతపట్ల కిరణ్, ముత్యాల సంతోష్, నల్లబోలు మాలిక్ రెడ్డి, పెంటయ్య గౌడ్, బల్లేపు సతీష్, ఉప్పు అరవింద్, ఉప్పు రాజేష్, మొహ్మద్ ఇమ్రాన్, కొంకాని విజయ్ కుమార్, భాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తధితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలి

**-రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న నాగేశ్వరావు**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్**





ఖమ్మం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న నాగేశ్వరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ లు మాట్లాడుతూ 23 ఏళ్ల వయసులోనే ఈ దేశ స్వాతంత్రం కోసం ఉరికంబాని సైతం ముద్దాడి ప్రాణాలను ప్రాయంగా వదిలినటువంటి స్వాతంత్రోద్యమ నాయకుడు భగత్సింగ్ అని నేటి యువతీ యువకులు విద్యార్థిని విద్యార్థులు భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో సమస్యల పరిష్కారానికి ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. అదే విధంగా నేడు అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ భగత్ సింగ్ లాంటి స్వాతంత్ర ఉద్యమ నాయకుల చరిత్రను వక్రీకరిస్తూ స్వాతంత్ర ఉద్యమంలో ఉద్యమానికి వెన్నుపోటు పొడిచిన వారి చరిత్రలను నేటి సమాజానికి పరిచయం చేయాలని చూస్తున్నారని ఈ విధంగా చేసేటువంటి చర్యను మానుకోకపోతే తప్పకుండా యువత విద్యార్థులు మీకు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాగిణి అంజలి, నాయకులు గంగోత్రి, శ్రావణి, ప్రవళిక, లావణ్య, భవాని, భవ్య శ్రీ, వినోద్, వేణు, వీరేందర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- అసంఘం జిల్లా అధ్యక్షురాలు బురుగు సప్న**



ఆలేరు, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు నెల జీతం 26 వేలు ఇవ్వాలని అంగన్వాడి ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు ఆయాలకు 5 లక్షలు ఇవ్వాలని అన్నారు. బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలన్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు మట్టి ఖర్చులు మాకొద్దు కనీస వేతనం ఆమే ఇవ్వాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలని ఇట్టి సమసత్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకుంటే సమర్ధుల పోరాటం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు రాచకొండ జనార్ధన్ ఐఎఫ్ టియు జిల్లా నాయకులు గడ్డం నాగరాజు, ఐఎఫ్టియు నాయకులు ఇక్కిరి శ్రీను, భూష శ్రీశైలం, రైతు సంఘం జిల్లా నాయకులు బిఎస్పి జిల్లా నాయకులు ఉప్పల జహంగీర్, సింగిరెడ్డి నర్సిరెడ్డి, తుంగ కుమార్, పద్మ, గంగుల రమ, సంపూర్ణ కళమ్మ, శాంత, శారద, సరిత, ఉపేంద్ర, సరిత, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ఏకపక్ష నిర్ణయాలను మార్చుకోవాలి

**- సిపిఎం మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ గౌడ్**




ఆలేరు, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలలో టిఆర్ఎస్ నాయకుల ఏకపక్ష నిర్ణయాలను మార్చుకోవాలని, దళిత బందులో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని సిపిఎం మండల కార్యదర్శి దుపట్టి వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేరులో సిపిఎం మండల పార్టీ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దళిత బంధు, గృహలక్ష్మి పథకం, బీసీ మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం లబ్ధిదారుల ఎంపిక చేసే విషయంలో గ్రామ సభలకు సంబంధం లేకుండా ఏకపక్షంగా తమ పార్టీ కార్యకర్తలకు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే గ్రామ సభల ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సభ్యులు సుధా గాని సత్య రాజయ్య, జూకంటి పొలు, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, బుగ్గ నవీన్, తదితరులు ఉన్నారు.

# "సమూహ" నల్లగొండ సభను జయప్రదం చేయండి

**- కరపత్రాలు ఆవిష్కరణ**



భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): దేశంలో పెరిగిపోతున్న మత అసహనంతో పాటు రాజ్యాంగ లక్ష్యాలను, నీరుగారుస్తూ ప్రజల హక్కులను స్వేచ్ఛను కాలరాస్తున్న ప్రస్తుత విధానాలకు వ్యతిరేకంగా, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం, సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం రచయితలు ప్రజాస్వామికవాదుల నేతృత్వంలో, నల్లగొండలో అక్టోబర్ 1- 2023న ఆదివారం నాడు ఎస్బిఆర్ ఫంక్షన్ హాల్ బస్టాండ్ దగ్గర సదస్సు నిర్వహిస్తుంది. "లౌకికవాదాన్ని రక్షించుకుందాం, రాజ్యాంగాన్ని బేఖాతరు చేస్తూ మన స్ఫూర్తిని రాజ్యాంగంగా ప్రకటింపజేసే మనువాద విధానాలకు వ్యతిరేకంగా నల్లగొండలో జరుపుతున్న సదస్సు కరపత్రాలను శుక్రవారం భువనగిరి పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో సెక్యులర్ రైటర్స్ ఫోరం బాధ్యులు సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, వైఎస్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ అతహర్, ప్రజా సైన్స్ వేదిక జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి జిట్టా భాస్కర్ రెడ్డి, సామాజిక చైతన్య సమితి అధ్యక్షుడు షేక్ హమీద్ పాషా, జర్నలిస్ట్ సిరిల్ బాబు, మహ్మద్ వసీమ్, రిటైర్డ్ ఉద్యోగి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సదస్సుకు కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు, లౌకిక వాదులు, ప్రజా సంఘాల బాధ్యులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

# గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు**





రాజోలి, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాన్ దొడ్డి, పచ్చర్ల గ్రామాలలోని 10 మంది గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్ లను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు ఈ రోజు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఇస్తున్న న్యూట్రిషన్ కిట్స్ లను ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఆకు కూరలతో పాటు పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆయన అన్నారు. న్యూట్రిషన్ కిట్స్ లో ఖర్జూర, నెయ్యి, మదర్ హార్లిక్స్ పౌడర్, ఐరన్ సిరప్, ఆల్ బెండ జోల్ మాత్రలు ఉంటాయని ఆయన వివరించారు. గర్భిణీ స్త్రీలు బరువు పనులు చేయకూడదని ఆయన అన్నారు. కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, స్టాఫ్ నర్స్ జమున, ఏఎన్ఎమ్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునితకు హైకోర్టు జరిమానా అవాస్తవం

**- న్యాయవాది ఎండీ రహీమ్**




భువనగిరి, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి తెలంగాణా హైకోర్టు జరిమానా విధించిదని చెప్పడం వాస్తవం కాదని,తప్పుడు ఆరోపణలు మాత్రమే అని న్యాయవాది ఎంఏ రహీం అన్నారు. హైకోర్డు న్యాయస్థానం 10 వేల జరిమానా విధించారని ప్రసార మాధ్యమాలు, కథనాలు రావడం పై ఆమె తరపున వాదిస్తున్న న్యాయవాది ఎంఏ రహీం శుక్రవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. 2018 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి ఎన్నికల కమిషన్ కు తన ఆస్తులు వివరాలను అఫిడవిట్ లో తప్పుగా చూపెట్టారని సాయిని సతీష్ కుమార్ అనే వ్యక్తి 2019 లో హై కోర్టులో కేసు వేయడం, అతడు చనిపోయిన తరువాత కాంగ్రెస్ పార్టీ కి చెందిన బోరెడ్డి అయోధ్యరెడ్డి అదే కేసులో ఇంప్లిమెంట్ అయ్యి హైకోర్ట్ 10 వేల జరిమానా విధించారని తప్పుడు ప్రచారం సరైన పద్ధతి కాదన్నారు. కోర్టులో ఇంకా కేసు నడుస్తున్నా,తుదిదశకు రాకున్నా,పెండింగ్ లో ఉన్న కేసు పట్ల అర్థరహిత ఆరోపణలు చేసి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలలో పోటీ చేసేటప్పుడు ఖచ్చితంగా పూర్తి ఆస్తుల వివరాలు సమర్పించాల్సి ఉంటుందని లేకపోతే స్క్రూటినిలో అనర్హత వేస్తారని తెలుసుకోవాలని, తన క్లయింట్ గొంగిడి సునితమహేందర్ రెడ్డి ఆమె ఆస్తులని గజం తో సహా ఎన్నికల కమీషన్ కు సమర్పించారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం లో క్రియాశీలక పాత్ర పోషించి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు పొంది రెండు పర్యాయాలు ఎంఎల్ఏగా విజయం సాధించిన ఆమె పై కక్షపూరితంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా ప్రజలలో సుస్థిర స్థానం సంపాదించిన ఆమె ముచ్చట గా మూడవ సారి గెలుపు దిశగా ఉండటంతో ఓర్వలేని ఈ ఆరోపణలను ఖండిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కి బోరెడ్డి అయోధ్య రెడ్డి ఎమ్మెల్యే గొంగిడి సునితమహేందర్ రెడ్డి పై చేస్తున్న నిరాధారమైన తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా తప్పుడు ప్రచారం పై కోర్ట్ ఆఫ్ కంటెమ్ట్ తో పాటుగా పరువు నష్టం దావా కూడా అయోధ్యరెడ్డి పై వేస్తున్నామని తెలిపారు. ఖచ్చితంగా హై కోర్టు పై పూర్తి విశ్వాసం నమ్మకం తమకు ఉందని కేసును గెలిచి ఎమ్మెల్యే గొంగిడి సునితమహేందర్ రెడ్డి పై ఆరోపణలు ఆధారం లేనివని నిరూపిస్తామని చెప్పారు.

# గూడపూర్ గ్రామ శివాలయ కమిటీ గణపతి లడ్డు వేలంపాట

**- రూ.37000/- లకి కైవసం చేసుకున్న మేకల రవి - నిర్మల దంపతులు**

**- పూజ పండ్లుఫలాలు రూ.13000/- లకి నారబోయిన వెంకన్న - శంకరమ్మ దంపతులు**

**- వచ్చే సంవత్సరం విగ్రహదాతగా దేశిడి లక్ష్మణ్ - నీలిమ దంపతులు ప్రకటన**





నల్లగొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): జిల్లాలోని మునుగోడు మండలం, గూడపూర్ గ్రామ శివాలయం కమిటీ అధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి లడ్డు వేలంపాట లో పాల్గొని రూ.37000/- రూపాయలకి మేకల రవి - నిర్మల దంపతులు దక్కించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు భాగంగా పూజలు అందుకున్న పండ్లు ఫలాలు వేలంపాట చేయగా నారాబోయిన వెంకన్న - శంకరమ్మ దంపతులు రూ.13000/- లకి దక్కించుకోగా, వచ్చే సంవత్సరం ఏర్పాటు చేసే విగ్రహ ప్రతిష్ఠ కి విగ్రహ దాతగా దేశిడి లక్ష్మణ్ - నీలిమ దంపతులు ముందుగానే ప్రకటించారు. అనంతరం గణపతి ఊరేగింపు కార్యక్రమం ప్రారంభించి యువకులు డప్పు వాయిద్యాల నడుమ డ్యాన్సులు చేస్తూ, ఆడపడుచుల కొలటాలతో గ్రామస్థుల సమక్షంలో ఆనందంగా నిమజ్జన కార్యక్రమం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శివాలయ కమిటీ సభ్యులు, యువతి యువకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు

**- కౌన్సిలర్ గోపి గోపి**



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): ఐటీ మంత్రి కేటీఆర్ వనపర్తి పర్యటన సందర్భంగా వనపర్తి లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, బీఆర్ఎస్ అభిమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. గత పరిపాలన చూసుకున్నట్లయితే తాగడానికి నీరు లేక చీకటి సామ్రాజ్యంలో బ్రతుకుతుంటేనే ఇప్పుడు తెలంగాణ వచ్చినాక తాగడానికి పంట పొలాలకు పుష్కలంగా సాగునీరు, తాగనీరు అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ గోపి బాబు పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ వారి బియ్యం పంపిణీ



రాజాపేట, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, బొందుగుల గ్రామంలో ఇటీవల మరణించిన కొత్త రుతమ్మ కుటుంబానికి గురువారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల సన్న బియ్యం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాల్దా శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు గోపవని బాలయ్య గౌడ్, కొత్త సురేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు విజయ్ కృష్ణ, యువజన నాయకులు పరశురాములు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండోసారి ఎన్నిక



దామరచర్ల, సెప్టెంబర్ 29,(తీన్మార్ న్యూస్): దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనపై నమ్మకం ఉంచి రెండవసారి ఎంపిక చేసినందుకు పెద్దలు మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి, నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ కి మండల కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు గాజుల శ్రీనివాస్ దామరచర్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు.

## బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



రాజాపేట, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం బేగంపేట గ్రామం నుండి సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీ, ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు గురువారం రాజపేట గెస్ట్ హౌస్ లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిమిలా మహేందర్ గౌడ్, బుడిగి పెంటయ్య, ఇంజ నరేష్, రాంజీ నాయక్, రంగ నరేష్, పాండు, ఐరేని నవీన్, బాల మల్లేష్, ఎంపీటీసీ బాబు, మండల పార్టీ నాయకులందరూ పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా అంగన్‌వాడీ కేంద్రాలు

హనుమకొండ:ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి. రూ.కోట్లు ఖర్చు చేస్తున్నాయి. మాతాశిశు మరణాలు తగ్గించడానికి కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా అంగన్‌వాడీ వ్యవస్థను ఏర్పాటు చే శాయి. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నాయి. కానీ క్షేత్రస్థాయి లో ఆశించిన ఫలితాలు రావడం లేదు. జిల్లాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతినిధులు పరిశీలించారు. ఈ కేంద్రాలు అస్తవ్యస్తంగా కనిపించాయి. పౌష్టికాహారం సరిగా అందడం లేదు. మెనూ పాటించడం లేదు. చిన్నారులకు ప్రతిరోజూ గుడ్డు ఇవ్వాలి, కానీ నెలలో 15 రోజులు మాత్రమే ఇస్తున్నారని పలువురు వాపోయారు. హనుమకొండలోని నాగేంద్రనగర్ (బంధం చెరువు) కేంద్రంలో చిన్నారులు, గర్భిణులు కనిపించలేదు. ఎలాంటి వంట చేయలేదు. అంగన్‌వాడీ టీచర్, ఆయా కూడా లేరు. కేవలం కేంద్రాన్ని తెరిచి ఉంచారు. మడికొండలో 11 అంగన్ వాడీ కేంద్రాలకు మూడింటికి మాత్రమే సొంత భవనా లు ఉన్నాయి.కొన్ని కేంద్రాలు మూసి ఉన్నాయి. అన్ని భవనాల్లో అరకొర వసతులు ఉన్నాయి. గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్‌లో ఎనిమిది అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి.

## 'ధరణి' సమస్యలను పరిష్కరించాలి

నిర్మల్ : నిర్మల్ జిల్లాలో ప్రభుత్వం ద్వారా రైతులకు ధరణి పోర్టల్‌లో సమస్యలను గుర్తించి సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని నిర్మల్ కలెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌కార్యాలయంలో

సాయంత్రం ధరణి పోర్టల్, రెవెన్యూశాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలపై సమీక్ష నిర్వహించారు. నిర్మల్ జిల్లాలో ధరణి పోర్టల్‌లో వచ్చిన అర్జీలు, పరిష్కరించాల్సిన అర్జీలు, పెండింగ్‌లో ఉన్న వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అన్ని గ్రామా ల్లో తహసీల్దార్లు ప్రభుత్వ పథకాలపై పర్యవేక్షణ చేయాలని తెలిపారు. కంటి వెలుగు పథకం సమర్ధవంతంగా అమలయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్వో లోకేశ్, ఆర్డీవో స్రవంతి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం పరకాల యూనిట్ ఎన్నిక పూర్తి

### – అధ్యక్షులుగా ఆట సారంగపాణి, ప్రధాన కార్యదర్శిగా కె అశోక్ నియామకం



అధ్యక్షులు ఆట సారంగపాణి

పరకాల, సెప్టెంబర్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం పరకాల సమితి యూనిట్ గురువారం పరకాల ప్రభుత్వ బాలుర హై స్కూల్ లో యూనిట్ నూతన బాడీ ఎన్నికకై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఎన్నికల సమావేశంలో పరకాల, నడికుడ, శాయంపేట మండలాల నాలుగవ తరగతి ఉద్యోగులు హాజరై ఎన్నికలను ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు. ఈ సమావేశంలో నూతన బాడీని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన నూతన బాడీ పదవి కాలం మూడు సంవత్సరాలు కొనసాగనుంది. కాగా ఇట్టి ఎన్నికకు జిల్లా అధ్యక్షులుగా చాగంటి రవి, సహాయ ఎన్నిక పరిశీలకుడుగా ఎస్ కే సంధాని మరియు జిల్లా నాయకులు హాజరై ఎన్నికల నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికకు ఎలక్షన్ అధికారిగా పెద్దగోడపాక జడ్పీఎస్ఎస్ జూనియర్ అసిస్టెంట్ నేరెళ్ల వెంకటేశ్వర్లు బాధ్యతవహించి ఎన్నికను సజావుగా నిర్వహించడం జరిగింది. ఎన్నిక కాబడిన నూతన అసోసియేట్ బాడీలో అధ్యక్షులుగా



ప్రధాన కార్యదర్శి కె అశోక్

ఆట. సారంగపాణి, అసోసియేట్ అధ్యక్షులుగా కొత్తపెల్లి సదానందం, ఉపాధ్యక్షులుగా వనజ రాణి, ప్రధాన కార్యదర్శిగా కోమరాజు అశోక్, కోశాధికారిగా గోవిందు నవీన్, సంయుక్త కార్యదర్శిగా నేరెళ్ల విజయ్ కుమార్, కో ఆప్షన్ నెంబర్ గా జ్యోతి, శ్రీదేవిలు ఉన్నారు. తెలంగాణ పంచాయతీరాజ్ 4వ తరగతి ఉద్యోగుల పరకాల సమితి యూనిట్ శాఖలో ఎన్నిక కాబడిన ఈ సభ్యులు సమస్త పరకాల సమితి నాలుగో తరగతి ఉద్యోగుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని ఎన్నికల అధికారి పెద్దకోడెపాక జడ్పీఎస్ఎస్ జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు తెలుపుతూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి సమావేశంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు చాగంటి రవి, ప్రధాన కార్యదర్శి ఎస్కే సందాని మరియు జిల్లా సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేసినందుకు నూతన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ముందు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా జిల్లా బాధ్యులు, సభ్యులు మరియు సమితి యూనిట్ కార్యకర్తలు సహాయ సహకారాలు అందించాలని తెలియజేస్తూ ఎన్నికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సమావేశాన్ని ముగించారు.

## సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్



ఆలేరు,సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): ఆలేరు పట్టణ జేఏసీ నాయకుడు సుంకరి సత్యనారాయణ గౌడ్ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శుక్రవారం సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఉద్యమ నేత సత్యనారాయణ మృతి బాధాకరమని తెలిపారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మోట కొండూరు వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేష్ గౌడ్, బిఆర్ఎస్ ఆలేర్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె

### – సమస్యలు పరిష్కరించాలని డిమాండ్




త్రిపురారం, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు సలీమా డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18000/- పెంచి ఫిక్స్ వేతనం నిర్వహించాలని, టిబి స్యూటమ్ డబ్బాలను ఆశాలతో మోపిచకూడదని, టిబి లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా తెలిపారు. తాము అన్నోఏళు ్లగా గ్రామాలనందు సేవలు అందిస్తున్నామని, తమకి నెలవారి టార్గెట్లు తీసివేసి, తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించి, అలాగే మరణించినవారికి ఇన్సూరెన్స్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ లో ఉన్న పిఆర్సి, ఏరియార్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్ ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లై చేయాలని, ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీరి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు సాలీమా, ఆశ వర్కర్లు సైదమ్మ, పద్మ, విజయ, నీలవేణి, కృష్ణ కుమారి, మంజుల, వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



రాజపేట, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ వినాయక స్వామి మండపం వద్ద శుక్రవారం అన్నదాత అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కూతురు లింగం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి దాచేపల్లి రాజు, ఊట్కూరి అశోక్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఎర్రగోకుల కృష్ణ, కుమ్మరి లక్ష్మణ్, చింతల కృష్ణ, ఎర్రగోకుల హనుమంతు, చింతలకోటయ్య, స్థానిక పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, డాక్టర్ కిషన్ సింగ్, తలారి కరుణాకర్, కొత్త సదానందం, దేవి ప్రశాంత్, మాల్యాల భరత్, కొత్త కనకయ్య, గొల్లపల్లి శీను, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పరామర్శ



వెంకటాపూర్, సెప్టెంబర్ 29 (తీన్మార్ న్యూస్): మృతుల కుటుంబాలకు సాయం అందించిన సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు. వెంకటాపూర్ మండల కేంద్రం బిసి కాలనీకి చెందిన మంద రమ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. అదే కాలనీకి చెందినరాగుల సమ్మయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించగా విషయంతెలుసుకున్న తస్లీమా శుక్రవారం వెళ్ళి బాధిత కుటుంబాల సభ్యులను పరామర్శించారు.వారి మరణం బాధాకరమని, మృతుల పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను తస్లీమా ఓదార్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్‌ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు 50కేజీల చొప్పున బియ్యం అందించి సహృదయాన్ని చాటుకున్నారు.తస్లీమా వెంటసర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్థులు,తదితరులు ఉన్నారు.


## లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు






యాచారం, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): చింతపట్ల గ్రామంలో నిత్య శ్రీ ప్రథమ చికిత్స కేంద్రంలో లిమ్స్ హాస్పిటల్ డాక్టర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. హాస్పిటల్ టెక్నీషియన్ వాళ్ళు ఉచ్చితంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు దాదాపు 200 పైగా వైద్య పరీక్షలు చేసుకున్నారు. విశ్వనాథ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మార్కెటింగ్ రవికుమార్ మెడ్జాకెట్ జట్టు, యాచారం మండల ప్రెసిడెంట్ డాక్టర్ మహేందర్, డాక్టర్ రాములు, తదితరులు పాల్గోన్నారు.

## ఖోఖో లో ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక అయిన కందకుర్తి దర్శిని మరియు ఉప్పరి ఉమ





భువనగిరి టౌన్, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజు జరిగిన 67వ స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో బాలికల అండర్ 14 విభాగము నుంచి రాజపేట ఉన్నత పాఠశాల విద్యార్థిని కందకుర్తి దర్శిని మరియు బొందుగుల విద్యార్దిని ఉప్పరి ఉమ ఖో ఖో ఆటలో మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి నల్గొండ జిల్లా పోటీలకు ఎంపిక అయ్యారు. వీరి ఎంపిక పట్ల స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి మరియు మండల ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ, పిడి గవ్వల రాములు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అష్రఫ్ జానీ షేక్, వ్యాయమ ఉపాద్యాయులు మధు, అభినందనలు తెలియజేశారు. రాజాపేట మండలంలో పనిచేయుచున్న వ్యాయామ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు... వెంకటేశ్వర్లు, రీటా వసంత కుమారి, కే గోపాల్, కోటేశ్వరరావు, రామ్మోహన్, వరలక్ష్మి, సంపత్ కుమార్, నరేష్, వినయ్ మొ. వీరి ఎంపిక పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## పిఏసిఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



### – పిఏసిఎస్ చైర్మన్ మల్లేష్ గౌడ్

ఆలేరు, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): పిఎస్ఎస్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు పిఏసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం పిఏసిఎస్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన మహాజన సభను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో మూడు కోట్ల రూపాయల క్రాఫ్ లోన్లు ఇవ్వగా ఇప్పుడు 12 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో ఏడు కోట్ల రూపాయలతో వివిధ రకాల లోన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఎడ్యుకేషన్ లోన్ల ద్వారా విద్యార్థులను అమరికకు పంపించడం జరుగుతుందన్నారు.

ఆలేరు పిఏసిఎస్ లో 1027 మందికి రుణమాఫీ జరగగా మూడు కోట్ల 47 లక్షల 54 వేల 723 రూపాయలు మాఫీ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, సీఈవో వెంకటరెడ్డి, డైరెక్టర్లు అరె మల్లేష్ గౌడ్, గవ్వల నర్సింలు, మారుపల్లి బిక్షపతి, సిద్దులు, తదితరులు ఉన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

- శంఖుస్థాపకులు మంత్రులు తన్నీరు హరీష్ రావు, గుంటకండ్ల జగదీష్ రెడ్డి
- పాల్గొన్న రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి
- సభాధ్యక్షులు గా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- హాజరైన వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు, పార్టీ కార్యకర్తలు









భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో సంక్షేమ రంగం స్వర్ణ యుగంగా నడుస్తున్నదని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. శుక్రవారం నాడు ఆయన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డితో కలిసి రామన్నపేట మండల కేంద్రంలో 5 కోట్ల 50 లక్షలతో 50 పడకల ఆసుపత్రి భవనానికి, రెండున్నర కోట్ల రూపాయలతో చెన్నకేశవ ఆలయ పునర్నిర్మాణం పనులకు శంకుస్థాపన, సబ్ ట్రెజరీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో మంత్రి టి.హరీశ్ రావు మాట్లాడుతూ కోతలు లేకుండా 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ముఖ్య కారకులని అన్నారు. ముఖ్యమంత్రి ఇంటింటికి మంచినీళ్లు ఇచ్చి తాగునీటి కష్టాలు తీర్చారని, ఏ అక్క కూడా బిందెలతో రోడ్డు మీదికి రాకుండా ఎండాకాలంలో కూడా మంచినీళ్లు అందిస్తున్నారని తెలిపారు. ఆనాడు ఉన్న 24 లక్షల పెన్షన్లను ఈనాడు 44 లక్షలకు పెంచి 2 వేల రూపాయల పెన్షన్ కల్పించారని, తద్వారా వృద్ధులకు ధైర్యం వచ్చిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ వృద్ధులు, వితంతువులు దివ్యాంగుల ఆత్మగౌరవం పెంచారని, ఆడబిడ్డ ఉన్న తల్లికి కొండంత అండగా కేసీఆర్ కళ్యాణలక్ష్మి పథకాన్ని అందించడం జరుగుతున్నదని, ఇప్పటివరకు 12 లక్షల 4 వేల పెళ్లిలకు ప్రతి పెళ్లికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా కళ్యాణ లక్ష్మి పథకాన్ని అందించడం జరిగిందని, అంతే కాకుండా కెసిఆర్ కిట్స్, న్యూట్రిషన్ కిట్స్ తో మహిళల ఆరోగ్యానికి, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడిందని, రూపాయికి 80 పైసలు సర్కారీ దవాఖానాలలో ప్రసవాలు పెరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రులు నాణ్యమైన ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నాయని, ఈరోజు రామన్నపేట మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రికి మరో 10 కోట్లు మంజూరు చేస్తూ మొత్తం 15 కోట్లతో ఆధునిక పరికరాలు, ఏర్పాట్లతో ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తామని అన్నారు. అలాగే నకిరేకల్ లో 35 కోట్లతో వంద పడకల ఆసుపత్రి కడుతున్నామని, నల్లగొండ, సూర్యాపేటలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని, బిపి, షుగర్, ఎన్సిడి కిట్లు, ఎ.ఎం.సి.చెకప్ లు నిరంతరం జరుగుతున్నాయని, గతంలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అనే పరిస్థితి మారి సర్కారు దవాఖానాకు మాత్రమే పోదాంపా బిడ్డో అనే పరిస్థితి వచ్చిందని, అధునాతనమైన వసతులు, వైద్య ఏర్పాట్లతో ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు పెరిగాయని అన్నారు. గతంలో ఉత్త కరెంటు ఉండేదని, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయేవని, పరిశ్రమలు, వ్యవసాయ రంగానికి నిత్యం కోతలు ఉండేవని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించుకున్నాక ఆ పరిస్థితిని దాటి నేడు ముఖ్యమంత్రి దార్శనికతతో గత 10ఏళ్లుగా నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతున్నదని అన్నారు. సంవత్సరానికి రెండుసార్లు ఎకరానికి 5 వేల పెట్టుబడి సహాయం అందిస్తూ, ఉచిత కరెంటు, పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్లు, ఇంటింటికి మంచినీరు, నాణ్యమైన వైద్య సేవలు, రోడ్లు డ్రైనేజీలు బాగు చేసుకుంటున్నామని అన్నారు. కుల వృత్తులను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని, తన ప్రాణాలనే పణంగా పెట్టి కెసిఆర్ తెలంగాణ తెచ్చారని, లేకపోతే అభివృద్ధి జరిగేది కాదని, తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని ఆకాశమంత ఎత్తు నిలిపారని అన్నారు. మైనార్టీ వర్గాలకు ఎన్నో అవకాశాలు కల్పించారని, ఇంగ్లీష్ మీడియంతో రెసిడెన్షియల్ స్కూళ్ళు, షాదీ ముబారక్ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు, రామన్నపేట చెరువు పూడికతీతకు 2 కోట్లు, అలాగే కాలువల నిర్మాణానికి మరో 2 కోట్లు మొత్తం నాలుగు కోట్లు ముఖ్యమంత్రి దృష్టికి తచ్చి మంజూరు చేస్తామని తెలిపారు. ప్రజలకు నిరంతరం మంచి చేయాలనే వ్యక్తి నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అని అన్నారు.

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.... పనిచేసే శాసనసభ్యులు ఉంటే అభివృద్ధి ఎలా ఉంటుంది అనేదానికి సాక్ష్యం శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అని అన్నారు. 60 సంవత్సరాలు వెనుకబడిన ఈ నియోజకవర్గం ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన తర్వాతనే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.... రామన్నపేట మండల కేంద్రంలో 5 కోట్ల 50 లక్షలతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, అలాగే చెన్నకేశవ ఆలయ నిర్మాణ పనులకు 2 కోట్ల 50 లక్షలు ముఖ్యమంత్రి మంజూరు చేశారని, అలాగే మండల కేంద్రంలో రోడ్ల వెడల్పు పనులను 10 కోట్లతో చేపట్టడం జరిగిందని, అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రి నాయకత్వంలో వేగంగా జరుపుకుంటున్నామని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి నకిరేకల్ నియోజకవర్గంలో 25 హెల్త్ సబ్ సెంటర్లు మంజూరు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి కోట్ల నిధులు ఇచ్చి సంక్షేమ రంగాలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. రామన్నపేట చెరువు పూడికతీత పనులకు నిధులు అందించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్ రావు మరో 10 కోట్ల రూపాయలను మంజూరు చేస్తునట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమిటి సందీప్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, భువనగిరి శాసనసభ్యులు పైళ్ళశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య అధ్యక్షులు దూదిమెట్ల బాలరాజు, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, వివిధ మండలాల ఎంపీపీ లు, జెడ్పీటీసీ లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**- 9 గ్రామాల్లో చేపట్టిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత**





రాజపేట, సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): రాజపేట మండలంలో శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహిం చారు. పొట్టి మరి లో 4.8 బ్రిడ్జి నిర్మాణ పనులకు, చల్లూరు లో 4 లక్షలతో వడ్డెర కమ్యూనిటీ హాల్, 4 లక్షల తో మహిళా భవనం, 6 లక్షలతో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్,36 లక్షలతోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదులు, రేణిగుంటలో 4 లక్షలతో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్,4 లక్షలతో మిల్క్ సెంటర్, రాజాపేట లో5 లక్షలతో పెరిక కమ్యూనిటీ హాల్, నర్సాపురంలో 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, ఐదు లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, పుట్టగూడెంలో 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, నాలుగు లక్షలతోసీసీ రోడ్డు,కొండ్రెడ్డి చెరువులో 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం,10 లక్షలతో మినీ ఫంక్షన్ హాల్, పాముకుంటలో 5 లక్షలతో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, 5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, పలు అభివృద్ధి పనులకు ఉదయం నుండి రాత్రి వరకు మండలంలోని 9 గ్రామాలలో 24 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ శ్రేణులు ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలుఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా గొంగిడి సునీత మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు చేరాయని ఏదో ఒక పథకాన్ని అందరూ లబ్ధి పొందారని వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని పథకాలను అమలు చేయనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్లు ఆర్కాల గాళ్ రెడ్డి, చింతలపురి వెంకట్ రామ్ రెడ్డి, గొల్లపల్లి రామ్ రెడ్డి, ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, వైస్ ఎంపీపీ కాయితి శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, సర్పంచులు బూరుగు భాగ్యమ్మ నర్సిరెడ్డి, ఠాగూర్ ధర్మేందర్ సింగ్, చెరుకు విజయ కనకయ్య, గుంటి మధుసూదన్ రెడ్డి, ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, కర్ల కరుణాకర్ రెడ్డి, జూకంటి మమతా బాలస్వామి, ఎడ్ల స్వరూప రాంరెడ్డి, ఎంపిటీసీలు రాపోలు కవితా తిరుపతిరెడ్డి, లేగల శ్రీలత, సుమలత లక్ష్మారెడ్డి, ఎడ్ల నరేష్ రెడ్డి, సంధిలా భాస్కర్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, సట్టు తిరుమలేశ, రామిండ్ల నరేందర్, కటకం వెంకటేశం, నియోజవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు కటకం స్వామి, బూరుగు సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డొంకెన మహేందర్ గౌడ్, ఎర్రగోకుల జస్వంత్, కరాటే బాలు, బెడిదే వీరేశం, గౌటే లక్ష్మణ్, గుర్రం నరసింహులు, రేగు సిద్ధులు, ఎర్ర గోకుల రాజు, గజ్జల రాజు, గంధమల్ల సురేష్, మండల టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట పర్యటనలో మంత్రి హరీష్ రావుకి వినతి పత్రం

**- అందజేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్కే చాంద్**

రామన్నపేట,సెప్టెంబర్ 29(తీన్మార్ న్యూస్): రామన్నపేట పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు చేయుటకు విచ్చేసిన మంత్రి హరీష్ రావు కి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్ కే చాంద్ వినతి పత్రం అందజేశారు.

తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కృషి చేయాలని, సంక్షేమ పథకాలలో 20 శాతం కోట ఉద్యమకారులకు కేటాయించాలని, ఆర్థికంగా వెనుకబడిన ఉద్యమకారులకు డబుల్ బెడ్ రూమ్, రైలు, బస్సు, ఉచిత పాసులు ఇవ్వాలని, నామినేట్ పథకాలలో ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గంగాపురం


యాదయ్య, బొడ్డుపల్లి లింగయ్య, బోయపల్లి బిక్షం, ఎండి లతీఫ్, బెడిద లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో పంటలే పంటలు

ఉట్నూర్ : ఏజెన్సీలో నీటి ప్రాజెక్టులు తక్కువ. దీనికితోడు బీడు భూములు. సాగునీటి సౌకర్యం సరిగా లేక కేవలం వర్షాధార పంటలే సాగు చేస్తుండేవారు. దిగుబడులు కూడా అంతంతమాత్రంగానే వస్తుండడంతో రైతులు కూడా నష్టపోయిన సందర్భాలు ఉండేవి. అయితే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం పండుగలా సాగుతున్నది. గత యాసంగిలో కురిసిన భారీ వర్షాలతో భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో బావులు, చెరువుల్లోకి పుష్కలంగా నీళ్లు చేరాయి. దీనికితోడూ రైతులకు ఉచితంగా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తుండడంతో సాగు నీటికి ఇబ్బందిలేకుం డా అయ్యింది. దీంతో గతంలో కంటే ఈ యా సంగిలో పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. మండలంలోని దంతన్‌పెల్లి, కొత్తగూడెం, చింగూడ, క ల్లూర్‌గూడ, శ్యాంపూర్, నాగాపూర్, హస్నాపూర్, చాందూరి, పులిమడుగు, సాలేవాడ, ఉమ్రి, కుమ్మరితండా గ్రామాల్లో శనగ, గోధుమ, మక్కజొన్న, జొన్న , వీటితో పాటు ఆకుకూరలు, కూరగాయలు టమాట, వంకాయ, గోబీ తదితర పం టలు పండిస్తున్నారు. వానకాలంలో వేసిన సో యా, పత్తి పంటలు కాలం ముగియగానే వాటిని తొలగించి యాసంగి పంటలు సాగుచేశారు. యాసంగిలో కురిసిన వర్షాలతో భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో శ్యాంపూర్, పులిమడుగు, సా కెర, సాలెవాడ, నాగాపూర్, హస్నాపూర్, చాం దూరి, ఉట్నూర్, దంతన్‌పెల్లి తదితర గ్రామాల్లోని బావులు నిండుగా ఉండగా, బోర్లనుంచి పుష్కలంగా నీళ్లు వస్తున్నా యి. దీంతో సాగునీటికి ఇ బ్బంది లేకుండా అయ్యింది. అంతేగాకుండా చెరువుల కింద ఆరుతడి పంటలైన గోధుమ, మక్కజొన్న, జొన్న, శనగ పంటల విస్తీర్ణం పెరిగింది. వీటితో పాటు ఆకుకూరలు, కూరగాయలు కూడా పండిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరా చేస్తుండడంతో బోరుబావుల కింద పంటలతో పా టు మక్కజొన్న, జొ న్న, శనిగ, వేరు శనిగ, గోధుమ, కూ రగాయ లు, ఆకుకూరలు తదితర ఆ రుతడి పంటలను సాగు చేస్తున్నా రు. నిరంతర విద్యుత్ సరఫరాతో నాడు బీళ్లుగా ఉన్న భూములు ప్రస్తు తం పచ్చదనంతో కళకళలాడుతున్నా యని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాకు మూడెకరాల భూమి ఉంది. గతంలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉండేది. దీంతో అంతంతమాత్రంగానే సాగు చేసేవాడిని. అయితే తెలంగాణ ప్రభుత్వం వచ్చినంకా 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నది. ఇప్పుడు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఆకుకూరలు, కూరగాయల పంటలు పండిస్తున్నాను. గతంలో వర్షాధార పత్తి, సోయా పంటలే పండేవి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంట్ కష్టా లు లేవు. దీంతో పాటు బోరు, బావుల్లో సరిపడా నీరు ఉంది. ఇప్పుడు రెండెకరాల్లో సోయాతో పాటు కూరగాయలు పండిస్తున్నాను. సీఎం సకాలంలో విత్తనాలు కొరత లేకుండా అందించడం ఆనందంగా ఉన్నాం.



## అభ్యంతరాలతో ఆగిన ఉపకేంద్రం నిర్మాణం

ఏటూరునాగారం:ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లిలో చేపట్టిన విద్యుత్తు ఉపకేంద్రం పనులను అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. అనుమతులు లేవని అభ్యంతరం తెలపడంతో పునాది పనులను అర్ధంతరంగా ఆపేశారు. బోరు కోసం తీసిన గుంతతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు చెప్పినా ససేమిరా అన్నారు. వాహనం సీజ్ చేస్తామంటూ బోరు సెట్టు యజమానిని హెచ్చరించారు. దీంతో కేసింగ్ పని పూర్తి చేయకుండానే నిలిపేసి వెనుదిరిగాడు. పిల్లర్ల ఏర్పాటు కోసం తవ్విన గుంతలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల తరబడి ఎదురవుతున్న సమస్యలు దృష్టిలో ఉంచుకుని చిన్నబోయినపల్లిలో విద్యుత్తు ఉపకేంద్రం మంజూరు చేశారు. ఈ సబ్‌స్టేషన్‌తో పూర్తి అటవీ ప్రాంతంలోనే ఉన్న గ్రామాలకు త్రీ ఫేస్ విద్యుత్తు సరఫరా నిరంతరాయంగా అందించే అవకాశం ఉంటుంది. సుమారు 25 కిలో మీటర్ల పరిధిలో 15 గ్రామాల వరకు ఉన్నాయి. నిర్మాణం పూర్తైతే ఆయా గ్రామాలకు దీర్ఘకాలిక విద్యుత్తు సమస్య తీరేది. సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసిన భూమి వివాదం కొలిక్కి రావడం లేదు. అటవీ, రెవెన్యూ శాఖ మధ్య సంవత్సరాల తరబడి ఈ వివాదం కొనసాగుతూనే ఉంది. చిన్నబోయినపల్లి రెవెన్యూ శివారు 98 సర్వే నంబర్‌లో మొత్తం 828.18 ఎకరాల భూమి ఉంది. అందులో కొంత వరకు అడవి విస్తరించి ఉండగా సుమారు 250 ఎకరాల మేర అడవులు లేకుండా ఉండేవి. 35 సంవత్సరాలుగా ఈ భూముల్లో వంద మందికి పైగా రైతులు పోడు భూములని చెప్పి ఆరుతడి పంటలు సాగు చేసేవారు. దశాబ్దకాలంగా రైతులను సాగు చేయనీయకుండా ఆ భూమి అటవీశాఖదేనంటూ అధికారులు అడ్డుకుంటున్నారు.



# అమల్లోకి వచ్చిన వన్ నేషన్.. వన్ రేషన్



మిర్యాలగూడ : ఉపాధి, బతుకుదెరువు కోసం ప్రజలు దేశంలోని పలు రాష్ట్రాలకు వలస వెళ్తుంటారు. అలా వలస వెళ్లిన వారు రేషన్ బియ్యం తమ సొంత ప్రాంతంలోనే తీసుకునే అవకాశం ఉంటుంది. దీంతో వారు బియ్యం తీసుకోలేక పోయేవారు. వారి కోటా బియ్యం సంబంధిత రేషన్ డీలర్ పక్క దారి పట్టించే అవకా శం సైతం ఉంది. అయితే వీటిని నివారించేందుకు కేంద్రం 'వన్ నేషన్..వన్ రేషన్' పథకాన్ని తీసుకొచ్చింది. మూడేళ్ల క్రితమే ఈ పథకాన్ని ప్రవేశ పెట్టినప్పటికీ.. సాంకేతిక కారణాలతో ఉమ్మడి జిల్లాలో జనవరిలో ప్రయోగాత్మకంగా.. ఫిబ్రవరి నుంచి పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చింది. రాష్ట్ర పరిధిలో ఏ ప్రాంతంలో ఉన్న వారైనా వారు ఉన్న చోటే బియ్యం తీసుకునే సదుపాయం ఇప్పటికే అమల్లో ఉంది. పలు పనుల నిమిత్తం ఉమ్మడి జిల్లా నుంచి ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు వలస వెళ్తుండగా..బీహార్, ఉత్తరప్రదేశ్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఏపీ తదితర ప్రాంతాల నుంచి ఉమ్మడి జిల్లాలోని వివిధ పట్టణాలకు వలస వస్తుంటారు. భవన నిర్మాణం, మగ్గం పని, పరిశ్రమల్లో పని చేసే వలస కార్మికులు ఉమ్మడి జిల్లాలో వేల సంఖ్యలో ఉన్నారు. అయితే వీరికి రేషన్ కార్డులు ఉన్నప్పటికీ బియ్యం తీసుకోలేక.. బయట మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. వన్ నేషన్..వన్ రేషన్‌తో వలస వాదుల కష్టాలు తీరనున్నాయి. ఇతర రాష్ట్రాల వారు బియ్యం తీసుకోవాలంటే జాతీయ ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలి. రేషన్ దుకాణంలో ఈ- పోస్ యంత్రంలో వలస వాదుల ఆధార్ సంఖ్య నమోదు చేయగానే ఎన్‌ఎఫ్‌సీ కార్డు పూర్తి వివరాలు వస్తాయి. వివరాల ఆధారంగా డీలరు బియ్యం అందిస్తారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో మొత్తం 10,08,045 రేషన్ కార్డులు ఉండగా.. ఫిబ్రవరి నెలకు సంబంధించి 16,344.57 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించారు. కార్డుల్లోని ఒక్కో యూనిట్‌కు కేంద్రం ఐదు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తుంది. వన్ నేషన్..వన్ రేషన్ పథకం కింద ప్రయోగాత్మకంగా నల్గొండ జిల్లాలో మొత్తం 20 మంది ఇతర రాష్ట్రాల కార్డుదారులకు బియ్యం పంపిణీ చేశారు. ప్రస్తుతం కేంద్రం ఈ ఏడాది డిసెంబరు వరకు బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తుంది. వలస కార్మికుల సంక్షేమ కోసం ప్రవేశ పెట్టిన వన్ నేషన్.. వన్ రేషన్..పథకంలో ఇతర రాష్ట్రాలకు చెందిన ఎన్‌ఎఫ్‌సీ కార్డు కలిగి ఉన్న ప్రజలు జిల్లాలో ఏ రేషన్ దుకాణంలోనైనా బియ్యం తీసుకోవచ్చు. ఈ అవకాశాన్ని వలస కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి. గత నెలలో జిల్లాలో 20 మంది ఇతర రాష్ట్రాల కార్డు దారులకు బియ్యం పంపిణీ చేశాం. ఈ నెలలో సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

# వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి అవకాశాలు ఎక్కువ : కలెక్టర్



మోత్కూరు, : ఇంటర్‌లో విద్యార్థులు వృత్తి విద్యాకోర్సులు అభ్యసించడం వల్ల వారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కలెక్టర్ పమేలాసత్పథి అన్నారు. మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వృత్తి విద్యాకోర్సు ల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఇంటర్‌లో కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ (సీజీటీ), ఎంపీహెచ్‌డబ్ల్యూ, అకౌంట్స్ అండ్ ట్యాక్సేషన్, ఆఫీస్ అసిస్టెంట్ తదితర వృత్తి విద్యాకోర్సుల ద్వారా ఉపాధి పొందుతూ ఉన్నత చదువులు చదువుకోవచ్చన్నారు. కళాశాలలోని సీజీటీ కోర్సు విద్యార్థినులు కుట్టిన దుస్తులను మోత్కూరు ఇందిరానగర్ (కొత్తగూడెం) అంగన్‌వాడీ కేంద్రంలోని 16 మంది చిన్నారులకు పంపిణీ చేశారు. కళాశాలకు ప్రహరీలేదని, బాలురకు మూత్రశాలలు లేవని, ఉపకార వేతనాలు అందడంలేదని, గ్రామాల నుంచి తాము కళాశాలకు వచ్చేందుకు ఆర్టీసీ బస్సులు రావడం లేదని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కళాశాలకు నూతన ప్రిన్సిపాల్ వచ్చారని, సమస్యలను ఆమె పరిష్కరిస్తారని, బస్సుల విషయమై ఆర్టీసీకి లేఖ రాశామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఇంటర్ జిల్లా అధికారి రమణి, మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య, తహసీల్దార్ షేక్ అహమ్మద్, ప్రిన్సిపాల్ ప్రభా జస్టీస్, ప్రభాకర్‌రెడ్డి, ఎన్ఎసఎస ప్రోగ్రాం ఆఫీసర్ కడారు నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గర్భిణులు ప్రభుత్వాస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు చేయించుకోవాలని కలెక్టర్ పమేలాసత్పథి సూచించారు. మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని బుజిలాపురం అంగన్‌వాడీకేంద్రంలో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. గర్భిణులు ఐరన్, ఫోలిక్‌యాసిడ్, క్యాల్షియం మాత్రలు తీసుకోవడంలో రాష్ట్రంలో జిల్లా 1 నుంచి 5 స్థానాల్లో ఉండగా, సాధారణ ప్రసవాల విషయంలో మాత్రం రెడ్ జోన్‌లో ఉందన్నారు. ఒక్కసారి సిజేరియన్ ఆపరేషన్ చేయించుకుంటే ఆయుష్షు ఐదేళ్లు తగ్గుందన్నారు. అనంతరం చిన్నారికి అన్నప్రాశన, గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. సమావేశంలో మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, బీసీ సంక్షేమ జిల్లా అధికారి పి.యాదయ్య, సీడీపీవో జ్యోత్స్న, సూపర్‌వైజర్ మంగమ్మ, విజయ, సునీత తదితరులు పాల్గొన్నారు. బుజిలాపురంలో 'కంటి వెలుగు' శిబిరాన్ని కలెక్టర్ పమేలాసత్పథి ఆకస్మికంగా సందర్శించారు. ఎంత మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు, ఎన్ని కళ్లద్దాలు ఇచ్చారు, పీహెచ్‌సీలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయనే అంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని పీహెచ్‌సీ వైద్యాధికారి హేమంత్‌కుమార్‌ను ఆదేశించారు.

# ఆరుతడిపై ఆసక్తి చూపని రైతులు



జగిత్యాల : ఈ ఏడాది యాసంగి సీజన్‌లో పంటల సాగు విస్తీర్ణం కొంతమేర పెరిగింది. జిల్లాలో గత యేడాదితో పోలిస్తే రైతులు, వరి, మొక్కజొన్న, నువ్వు, శనగలను ఎక్కువ మొత్తంలో సాగు చేశారు. మరో వైపు ఆరుతడి పంటల జోలికి పోలేదు. దీంతో ఆరు తడి సాగు విస్తీర్ణం పడిపోయింది. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం యాసంగి లో అన్నిరకాల పంటలు కలిపి సుమారు 2.50 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేయగా, 3.33 లక్షలకు పైగా ఎకరాల్లో రైతులు సాగు చేశారు. గత యేడాది యాసంగి సీజన్‌తో పోలి స్తే వేల ఎకరాల మేర పెరిగింది. వర్షాకాలంలో వానలు సమృద్ధిగా కురవ డంతో జలాశయాలు చెరువులు, కుంటలు నిండుకున్నాయి. భూగర్భ జలా లు సమృద్ధిగా ఉండడంతో బోర్లు, బావుల్లో ఆశించిన మేర నీరు ఉంది. దీంతో వరి, మొక్కజొన్న, నువ్వు పంటలు ఎక్కువగా సాగు చేశారు. ప్రస్తుతం ఎస్సారెస్పీ కాలువల నుంచి పంటలకు సాగునీరు విడుదల కావడంతో పంటలు కళకళల్లాడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా గత యేడాది యాసంగి సీజన్‌లో 2,72,632 ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగు చేశారు. ఇందులో ప్రధానంగా వరి పం ట 2,08,207 ఎకరాలు సాగు అయింది. మొక్కజొన్న 14,153 ఎకరాలు, గో దుమ 279 ఎకరాలు, చెరుకు 1,997 ఎకరాలు, జొన్న 764 ఎకరాలు, మ స్టర్డ్ 1,091 ఎకరాలు, నువ్వులు 29,202 ఎకరాలు, నల్ల పప్పు 5,258 ఎక రాలు, మిగిలిన వివిధ రకాల పంటలు 11,681 ఎకరాల్లో సాగు అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత యేడాది యాసంగి సీజన్‌లో 3,33,320 ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగు చేశారు. ఇందులో ప్రధానంగా వరి పంట 2,94,482 ఎకరాలు సాగు అయింది. మొక్కజొన్న 27,550 ఎకరాలు, చెరుకు 561 ఎకరాలు, జొన్న 142 ఎకరాలు, మస్టర్డ్ 358 ఎకరాలు, నువ్వులు 7,982 ఎకరాలు, మిగిలిన వివిధ రకాల పంటలు 2,565 ఎకరాల్లో సాగు అవుతున్నాయి. జిల్లాలో వరి సాగు గణనీయంగా పెరిగింది. జిల్లాలో వరి, మొక్కజొన్న, నువ్వు పంటలకు డిమాండ్ ఉండడంతో మార్కెట్‌లో మంచి ధర వస్తోంది. దీంతో అత్యధికంగా ఇవే పంటలను రైతులు సాగు చేస్తున్నారు. గత యేడాది యాసంగి సీజన్‌తో పోలిస్తే ఈ ఏడాది ఆరు తడి పంటల సాగుకు ఆసక్తి కనపర్చడం లేదు. తద్వారా ఆ రు తడి పంటల సాగు విస్తీర్ణం గణ నీయంగా తగ్గింది. జొన్నలు, పప్పుది నుసులు, పొద్దు తిరుగుడు, వేరుశనగ తదితర పంటల సాగు క్షీణించా యి. మార్కెట్‌లో ఆరుతడి పంటల ధరలు నిలకడగా లేకపోవడంతో పా టు ప్రభుత్వం మద్దతు ధర కల్పించక పోవడం కూడా పంటలు సాగు చేయకపోవడానికి కారణమని అంటున్నారు. అలవాటుగా సులభంగా చే తికొచ్చే వరి, మొక్క పంటలను సాగు చేయడానికి రైతులు మొగ్గు చూపుతున్నారు. జిల్లాలో వరి పంట గత యేడాదితో పోలిస్తే ఎక్కువ సాగైంది.

# పశువుల్లో వ్యాధి నివారణే లక్ష్యంగా చర్యలు



మంచిర్యాల : బ్రూసెల్లోసిస్ వ్యాధిని అరికట్టేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు ఆయా మండలాల్లోని పశు సంపదను దృష్టిలో ఉంచుకొని క్యాంపులు నిర్వహిస్తున్నారు. బ్రూసెల్లోసిస్ అనేది బ్రూసిల్లా బ్యాక్టీరియా వల్ల ఏర్పడిన ఒక రకమైన అంటువ్యాధి. ఇది జంతువులకే కాకుండా మానవులపైనా ప్రభావం చూపుతుంది. ఈ బ్యాక్టీరియా కలుషిత ఆహారం, గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది. పచ్చిమాంసం, శుద్ధి చేయని పాలలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. బ్రూసెల్లోసిస్ వ్యాధికారక సూక్ష్మజీవితో కలుషితమైన మేత మేయడం, నీరు తాగడం, వ్యాధిగ్రస్తమైన కోడెలు, దున్నలు ఆరోగ్యకరమైన ఆవులు, గేదెలను దాటినప్పుడు వీర్యం ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో ఐదో నెలలోనే గర్భం పోవడంతో పాటు గర్భాశయ సంబంధిత వ్యాధులు, జ్వరం రావడం, కీళ్లనొప్పులు, వృషణాల వాపు, మగ పశువుల్లో వంధత్వం కలగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. బ్రూసెల్లోసిస్ సూక్ష్మజీవులు మనిషికంటి పొరల ద్వారా లేదా వ్యాధి సోకిన పశువుల పాలు, వెన్న, మాంసం తినడం వల్ల వ్యాప్తి చెందుతుంది. పురుషులకు ఈ వ్యాధి సోకితే వృషణాలు వాపు వచ్చి వీర్యం సక్రమంగా విడుదల కాక సంతానోత్పత్తి జరుగదు. మహిళలకు అబార్షన్ జరుగుతుంది. పిల్లలు పుట్టే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతాయి. జాతీయ పశువ్యాధి నియంత్రణ కార్యక్ర మం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నాలుగు నుంచి ఎనిమిది నెలల వయసు న్న పెయ్య దూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాధికి టీ కాలతో పాటు గాలికుంటు వ్యాధి టీకాలు కూ డా వేయనున్నారు. జిల్లాలో 1,79,757 ఆవు లు, ఎద్దులు, లేగలుండగా, 1,05,798 బర్రె లు, దున్నలు, దూడలున్నట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు వెల్లడించారు. అలాగే 5,20,731 మేకలు, 1,83,526 గొర్రెలతో పాటు 2259 పందులున్నాయి. ఆయా మండలాల్లోని పశు సంపద ఆధారంగా క్యాంపులునిర్వహి స్తున్నారు. వ్యాధుల విషయంలో పశు పోషకులు అప్రమత్తంగా ఉండాలి. పశువుల పాకను పరిశుభ్రంగా ఉంచాలి. వ్యాధిగ్రస్త పశువును మంద నుంచి వేరు చేయాలి. బ్రుసెల్లోసిస్ అంటు వ్యాధి. ఇది పాడి పశువులు, జీవాలు, మేకలు, పందులతో పాటు మనుషులకు వచ్చే ప్రమాదం ఉంది. వ్యాక్సిన్ పశువులకు వేసే సమయంలోనూ రక్షణ పరికరాలు వినియోగించాలి. లేని పక్షంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా ఈ వ్యాక్సిన్ చుక్కలు మనిషి శరీరంపై పడితే బోద మాదిరిగా వాపులు వస్తాయి. సరైన సమయంలో టీకాలు వేయించడం వల్లే దీనిని నివారించవచ్చు. ఈ క్యాంపును పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలి.

# బాల్యవివాహం.. భవితకు అడ్డంకి



సిరిసిల్ల : బాల్యవివాహాలు అమ్మాయిల భవితకు అడ్డంకిగా మారుతున్నాయి. అమ్మాయిలకు పెళ్లి వయస్సు రాక ముందే భారం దించుకునేందుకు కొంతమంది తల్లిదండ్రులు మూడుముళ్ల బంధం వేస్తున్నారు. లోకం పోకడ తెలియని వయసులో, ముక్కు పచ్చలారని పసితనంలో అమ్మాయిలకు పుస్తెల భారం పడుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిరక్షరాస్యత, ఆర్థిక ఇబ్బందుల కారణంగా అమ్మాయిలకు కొంతమంది తల్లిదండ్రులు పెళ్లిళ్లు చేస్తున్నారు. మైనార్టీ తీరకముందే అధికారులకు తెలియకుండానే ఎన్నో వివాహాలు జరిగిపోతున్నాయి. గిరిజన తండాల్లో సంప్రదాయల పేరుతో గుట్టు చప్పుడు కాకుండా వివాహాలు జరుగుతున్న వైనం. జిల్లాలో ఐసీడీఎస్, షీటీమ్, బాలరక్షభవన్ ప్రతినిధులు బాల్య వివాహాలను అడ్డుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. గడిచిన సంవత్సర కాలంలో 13 బాల్య వివాహాలను అడ్డుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో వెయ్యి మంది బాలురకు 942 మంది బాలికలే ఉన్నారు. బాలికల నిష్పత్తి రోజు రోజుకు తగ్గిపోతుండడంతో వయస్సుతో నిమిత్తం లేకుండానే కొందరు అబ్బాయిలు వివాహాలకు ముం దుకొస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఐసీడీఎస్, చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ అధికారులు నిరంతరం నిఘా పెట్టి బాల్య వివాహాలను అడ్డుకుంటున్నా ఆగడం లేదు. పేదరికంలో ఉన్న కొందరు భారం దించుకోవడానికి డబ్బున్న వారి సంబం?ధాలు చూసి వయస్సు ఎక్కువ ఉన్నవారికి ఇచ్చి బాల్య వివాహాలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో 16 ఏళ్ల అమ్మాయిని 45 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేయడానికి సిద్ధమైన సందర్భాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లాలో గడిచిన ఐదేళ్లలో 51 బాల్య వివాహాలను అధికారులు అడ్డుకున్నారు. 2017లో రెండు, 2018లో ఏడు వివాహాలను అడ్డుకుంటే 2019లో 11, 2020లో 11, 2021లో 7, 2022లో 13 వివాహాలను అడ్డుకున్నారు. జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ, తంగళ్లపల్లి, చందుర్తి, వీర్నపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట తదితర మండలాల్లో కౌన్సెలింగ్ ద్వారా వివాహాలను వాయిదా వేసిన సంఘటనలు ఉన్నాయి. జిల్లాలో బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి, బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.

# అరవై దాటినా ఆర్థిక భరోసా



సారంగాపూర్, : వృద్ధ మహిళలకూ ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్వయం సహాయక సంఘాల్లో 18 నుంచి 60 ఏళ్లలోపు మహిళలకు మాత్రమే అవకాశం ఉండేది. 60 ఏళ్లు నిండిన వారిని గ్రూపుల నుంచి తొలగించేవారు. కాగా, వారిని కూడా ఇకపై కొనసాగించేలా నిర్ణయం తీసుకుంది. 60 ఏళ్లు నిండిన మహిళల వివరాలు సేకరించాలని జిల్లా సెర్ప్ అధికారులకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. దీంతో సెర్ప్ అధికారులు గ్రామాల్లో తిరుగుతూ సర్వే చేస్తున్నారు. నేషనల్ రూరల్ లైవ్‌లీ మిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం గ్రూపులో కనీసం 10 మంది సభ్యులు ఉండాలి. అందుబాటులో ఉన్న బ్యాంక్ ఖాతా తెరవాలి. సంఘంలో చేరిన మహిళలు రెగ్యులర్‌గా సమావేశం నిర్వహించుకోవాల్సి ఉంటుంది. 1990 నుంచి పేద మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటు చేశారు. 10 నుంచి 15 మందితో కూడిన సంఘాలు ఏర్పాటు చేసి వారితో బ్యాంకుల్లో పొదుపు చేయిస్తున్నారు. బ్యాంకుల ద్వారా రూ. లక్ష నుంచి రూ. 12 లక్షల వరకు రుణాలు ఇప్పిస్తూ మహిళలు ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. సాధారణంగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరడానికి 18 ఏళ్ల పైబడిన వారు అర్హులు. ప్రస్తుతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు జిల్లా సమైక్య, 67 మండల సమైక్య, 1923 గ్రామ సమైక్య, 41,046 స్వయం సహాయ సంఘాలు ఉన్నాయి. ఇందులో 4,40, 246 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. స్వయం సహాయక సంఘాల్లో ఉండి 60 ఏళ్లు నిండిన తరువాత తొలగించిన మహిళల వివరాలు సెర్ప్ నుంచి డీఆర్డీవోకు అందాయి. మరోవైపు గ్రామాల్లో కూగా సమావేశాలు ఏర్పాటు చేసి వివరాలు సేకరిస్తున్నారు. ఆ తర్వాత సంఘాలను ఏర్పాటు చేయనున్నారు. పొదుపు సంఘాల్లో 60 ఏళ్లు పైబడిన వారికి సంబంధించి తుది గైడ్‌లైన్స్ రావాల్సి ఉంది. ప్రస్తుత సంఘంలో ఉన్న సభ్యులకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నారు. ఆయా డబ్బులతో అనేక మంది సొంతంగా కిరాణా దుకాణాలు, ఫ్యాన్సీ, టైలరింగ్, ప్లేట్ల తయారీ, జిరాక్స్ సెంటర్, కూరగాయలు, మెడికల్ దుకాణాలు, గొర్రెలు, మేకలు, పాడిపశువులు, బ్యాంగిల్ స్టోర్స్, ఆలు చిప్స్, మెకానిక్ దుకాణాలు, పచ్చడిల తయారీ, చిరువ్యాపారాలు, హెూటల్స్, వర్మి కంపోస్టు తదితర వ్యాపారాలు చేస్తున్నారు. 60 ఏండ్ల పైబడిన వారు వారికి తోచిన వ్యాపారం చేసుకునే వీలు కలుగుతుంది. మలి వయస్సులో ఆర్థిక భరోసాకు ప్రభుత్వ నిర్ణయం దోహద పడుతుంది. 60 ఏండ్ల పైబడిన వారికి ఇది మంచి అవకాశం. గతంలో ఉన్నా కొన్ని కారణాలతో అధికారులు తొలగించిస్రు.

# సర్పంచుల ఆవేదన పట్టించుకోరా?



వీర్నపల్లి, : అప్పులు తెచ్చి, బంగారు నగలను తాకట్టుపెట్టి అభివృద్ధి పనులు చేస్తే సర్పంచుల ఆవేదనను పట్టించుకోరా? అని మండల సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ మాలోతు భూల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముందు వైస్ ఎంపీపీ ఈసంపల్లి హేమ భర్త దేవేందర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్ని సర్వసభ్య సమావేశాలు నిర్వహించిన కాగితాలు మారుతున్నాయే తప్ప సమస్యలు పరిష్కారం కావడంలేదని శాంతినగర్ సర్పంచ్ కముటం మల్లేశం మండిపడ్డారు. సమస్యలను ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న నాథుడే లేడనప్పుడు సభలో పాల్గొనడం ఎందుకని సమావేశాన్ని బాయ్‌కాట్ చేసి వెళ్లిపోయారు. అనంతరం అడవిపదిర సర్పంచ్ ఎడ్ల సాగర్, వీర్నపల్లి సర్పంచ్ దినకర్ అభివృద్ధి చేసిన పనుల బిల్లులను ఇంకెన్నడు మంజూరు చేస్తారని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలకు బిల్లులు రాక పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఏడాదికిపైగా చేసిన పనుల బిల్లులు నిలిచిపోయాయని, అధికారుల ఒత్తిడి మేరకు అప్పులు చేసి పనులు పూర్తి చేస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి బిల్లులు రావడం లేదని అన్నారు. అనంతరం ఎంపీటీసీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు సరైన విద్యుత్‌ను అందించాలన్నారు. మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వ కార్యాలయాలను అందుబాటులోకి తేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. మండలంలోని సర్పంచులకు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను మంజూరు చేసేలా ప్రత్యేక కృషి చేస్తామని ఎంపీపీ మాలోతు భూల అన్నారు. సర్పంచ్‌లు ఆందోళన చెందవద్దని, మంత్రి కేటీఆర్ సహకారంతో మండలం అభివృద్ధి దిశలో ముందుందని అన్నారు

# అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు



కరీంనగర్ : అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాగు కోసం కేటాయించిన భూములను ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారు. అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దని నిబంధనలు ఉన్నా అవేమీ పట్టనట్లు నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం, అధికారుల చేతివాటంతో కోట్లాది రూపాయల అసైన్డ్ భూమి కబ్జాకు గురవుతోందనే విమర్శలు వస్తున్నాయి. కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ శివారులోని కరీంనగర్-సిరిసిల్ల ప్రధాన రహదారిని ఆనుకుని పెద్ద సంఖ్యలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. కమాన్‌పూర్ శివారులోని సర్వేనెంబర్లు 116, 117, 120 123, 124లో ప్రభుత్వ భూమిఉంది. ఈ సర్వే నెంబర్లలో ఎటువంటి అనుమతులు లేకున్నా నిర్మాణాలు చేస్తున్నారు. కమాన్‌పూర్ శివారులోని అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామానికి చెందిన ప్రజలు ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చినా అధికారులు పట్టనట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది. కమాన్‌పూర్ శివారులోని సర్వేనెంబర్ 116లో ఉన్న అసైన్డ్ భూమిలో పెద్ద సంఖ్యలో నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. 2006సంవత్సరంలో అప్పటి ప్రభుత్వాలు జారీ చేసిన జీవోల ఆధారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమాన్‌పూర్ శివారులోని కరీంనగర్-వేములవాడ ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్నతూంకుంటకు తూట్లు పడుతున్నాయి. 120సర్వేనెంబర్‌లో ఉన్నతూంకుంటలో అక్రమ నిర్మాణాల జోరు సాగుతోంది. కళ్లెదుటే నిర్మాణాలు యథేచ్ఛగా సాగిస్తున్నా అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

# పట్టు రైతుల పొరుగుబాట

కుప్పం:జిల్లాలో రైతులు ప్రతినెలా వేలాది టన్నుల పట్టు ఉత్పత్తి చేస్తున్నారు. పట్టు గూళ్ల విక్రయాలకు ప్రభుత్వం తరపున కుప్పం, పలమనేరు, మదనపల్లెలో మార్కెట్లున్నా కొనుగోళ్లు నామమాత్రమే. రీలర్లు ముందుకు రాకపోవడంతో ఆశించిన మేరకు కొనుగోళ్లు జరగడం లేదని అధికారులు అంటున్నారు. ఆయా మార్కెట్‌లకు తీసుకెళ్లిన రైతులు.. చాలా సందర్భాల్లో కొనుగోళ్లు లేక.. వెటనుదిరిగి కర్ణాటక బాట పట్టిన సందర్భాలు లేకపోలేదు. కుప్పం, పలమనేరు, పుంగనూరు, మదనపల్లె ప్రాంతాల్లో పట్టు సాగును చేపడుతున్న రైతుల్లో దాదాపు 80 శాతం కర్ణాటక మార్కెట్‌లను ఆశ్రయిస్తున్నారు. కుప్పం, పలమనేరు పరిసర ప్రాంతాల రైతులు.. వంద కి.మీ. దూరంలోని కోలార్, 140 కి.మీ. దూరంలోని శిల్లగట్ట, 250 కి.మీ. దూరంలోని రామనగర మార్కెట్‌లలో పట్టు గూళ్లను తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పట్టు పురుగుల చాకీ కేంద్రాలు నిర్వహణ భారంతో దాదాపు దశాబ్దం కిందటే మూతపడ్డాయి. కొన్నింటిని ప్రైవేటుకు అప్పగించినా కొన్నాళ్లకే మంగళం పలికారు. జిల్లా రైతులు చాకీ కట్టిన పట్టు పురుగుల కోసం స్థానికంగా ప్రైవేటు కేంద్రాలను ఆశ్రయించినా అరకొరగా పురుగులు లభిస్తున్నాయని చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో చాకీ పురుగుల నాణ్యత లేకపోవడం పట్టు దిగుబడిపై ప్రభావం చూపుతోందని అంటున్నారు. విధిలేని పరిస్థితుల్లో కర్ణాటకలోని మైసూరు, తమిళనాడులోని కోయంబత్తూరు చాకీ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. గతంలో పట్టు రైతులకు అనేక రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రభుత్వం ద్వారా అందేవి. ప్రస్తుతం ఆ ఊసే లేకపోవడంపై రైతులు పెదవి విరుస్తున్నారు. బైవోల్టిన్ పట్టు గూళ్లు కిలోకు రూ.50 వంతున సర్కారు ప్రోత్సాహం నాలుగేళ్లుగా అందడం లేదు. వీ-1 మల్బరీ సాగుకు రాష్ట్ర ప్రభుత్వ రాయితీ



ఇవ్వడం లేదు. పట్టుసాగు షెడ్ల శుభ్రత కిట్లు అందడం లేదు. ఆధునిక షెడ్ల నిర్మాణం రాయితీ కూడా ఆగిందని రైతులు వాపోతున్నారు. శాంతిపురం మండలం తుమ్మిశి కొత్తూరుకు చెందిన రైతు శ్రీనాథ్ పట్టు సాగులో అవసరాల కోసం పొరుగున తమిళనాడు, కర్ణాటకను ఆశ్రయిస్తున్నారు. ప్రతినెలా తమిళనాడులోని కోయంబత్తూరు సమీప అగరం ప్రాంతానికి వెళ్లి చాకీ పురుగులు కొనుగోలు చేస్తున్నారు. దాదాపు 800 కి.మీ. రాకపోకల వల్ల వ్యయప్రయాసలు తప్పడం లేదు. కర్ణాటకలోని మైసూరు కిరణ్‌గిరి, జగదీష్ చాకీ కేంద్రాల నుంచి పురుగులు కొనుగోలు చేయాలన్నా.. 600 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సిందే. ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందించేందుకు ప్రతిపాదనలను పంపాం. ప్రతి రైతుకూ పట్టు సాగు షెడ్డు శుభ్రత కోసం ఏడాదికి రూ.3,750 ప్రభుత్వం ఇచ్చే విధంగా నివేదికలను అందజేశాం. బైవోల్టిన్ పట్టుకు రూ.50 ప్రోత్సాహకం కోసం ప్రతినెలా లబ్ధిదారుల వివరాలు పంపుతున్నాం.

# జీతాల్లేవు.. ఆవేదనే మిగిలింది..!

## - పదో తేదీ వచ్చినా ఉపాధ్యాయులకు అందని వేతనాలు- రుణ వాయిదాల తేదీలు మార్చాలని బ్యాంకులకు వినతులు - నిరసన దీక్షలకు ఏపీటీఎఫ్ పిలుపు




అమరావతి: ప్రభుత్వ ఉపాధ్యాయులు జీతం ఎప్పుడొస్తుందో తెలియని పరిస్థితిలో ఉన్నారు. పదో తేదీ వచ్చినా ఇప్పటికీ చాలామందికి జీతాలు రాలేదు. ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పట్లేదు. జీతం చేతికి అందిందంటే.. అదో పెద్ద పండగలా తయారైంది. ఏ ఉద్యోగికైనా ప్రతినెలా రుణవాయిదాలు, ఇతర ఖర్చులు ఉంటాయి. వీటికి నిర్దిష్ట తేదీ పెట్టుకుంటారు. ప్రభుత్వం ఎప్పుడు జీతం ఇస్తుందో తెలియని పరిస్థితుల్లో ఇలాంటివారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ రుణవాయిదా తేదీ మార్చాలని వైయస్ఆర్ జిల్లా జమ్మలమడుగులో బ్యాంకు మేనేజర్‌కు ఉపాధ్యాయులు వినతిపత్రం సమర్పించారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎవరికైనా జీతం వస్తే సామాజిక మాధ్యమాల్లో పెడుతున్నారు. దీనికి గ్రూపుసభ్యులు 'మీరు అదృష్టవంతులు' అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన ఓ ఉపాధ్యాయుడు గృహ, వ్యక్తిగత రుణ వాయిదాలను ప్రతినెలా రూ.50వేల వరకు చెల్లించాల్సి ఉండగా.. జీతం రాకపోవడంతో గత నెల పొదుపు చేసిన రూ.30వేలతో పాటు రూ.20వేలకు చెక్కు ఇవ్వగా అది బౌన్స్ అయింది. ఇప్పుడు ఆయన జరిమానా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలామంది పరిస్థితి ఇలాగే ఉంది. పిల్లల ఫీజులు, పాలవాడికి, కుటుంబ అవసరాలకు అప్పులు చేస్తున్నారు. కొందరు ఈఎంఐలు చెల్లించేందుకు బయట వడ్డీకి అప్పులు తీసుకుంటున్నారు. ప్రభుత్వోద్యోగి ముఖంలో చిరునవ్వు కనిపిస్తేనే రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని, ఉద్యోగులకు రావాల్సినవన్నీ సరైన సమయానికి వచ్చేలా చేస్తానని ప్రతిపక్ష నేతగా జగన్ అనేక సభల్లో హామీలు ఇచ్చారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అసలు జీతమే సమయానికి రావట్లేదని ఉద్యోగులు వాపోతున్నారు. రాష్ట్ర ఆర్థికపరిస్థితి జాతీయ సగటు కంటే మెరుగ్గా ఉందని సీఎం జగన్ ప్రకటించినా జీతాలు చెల్లించడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని రాష్ట్ర ఉపాధ్యాయ సమాఖ్య-257 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంజుల, భానుమూర్తి ప్రశ్నించారు. జీతాలివ్వకపోవడానికి కారణమేంటో చెప్పాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్ డిమాండు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటే ఉపాధ్యాయులకు జీతాలు ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సామల సింహాచలం ప్రశ్నించారు. వెంటనే జీతాలు చెల్లించాలని స్కూల్ అసిస్టెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు నరోత్తంరెడ్డి డిమాండు చేశారు. జనవరి నెల జీతం కోసం జిల్లా, పాత తాలూకా కేంద్రాల్లో శనివారం నుంచి నిరసన దీక్షలు చేపడుతున్నాం. జీతాలు రాకపోవడంతో వైద్యం, పిల్లల ఫీజులు, బ్యాంకు రుణాల చెల్లింపులకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినెలా జాప్యం జరుగుతుండడంతో ఉపాధ్యాయులు అపహాస్యానికి, అగౌరవానికి గురవుతున్నారు. చలో విజయవాడ తర్వాత ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు ఎక్కువయ్యాయి. ప్రతినెలా ఉపాధ్యాయులకు జీతాలు ఆలస్యంగా వేయడం వెనుక ఆంతర్యం ఏంటి? ఆలస్యంగా జీతాలు వేయడం వల్ల ఆర్థికంగా దెబ్బతిని, ఉపాధ్యాయులు కుంగిపోతారని ప్రభుత్వ భావిస్తున్నట్లు ఉంది.

# రవాణా బండి.. నడిచేదెలాగండి!


రాజమహేంద్రవరం:రవాణా వాహనాలపై అదనపు పన్నుభారం పడనుంది. త్రైమాసిక పన్ను 25 నుంచి 30 శాతం వరకు పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమవడంపై వాహన యాజమానుల్లో ఆందోళన నెలకొంది. కొవిడ్ కారణంగా ఇప్పటికే రవాణా రంగం కుదేలైంది. చమురు ధరలు, హరితపన్ను, ఫిట్‌సెస్ ఛార్జీలతో భారంగా సాగుతున్న రవాణా రంగంపై ఇప్పుడు త్రైమాసిక పన్ను పెంచడం సరికాదని రవాణా వాహన యాజమాన్య సంఘాల నాయకులు అంటున్నారు. ఆరు టైర్ల లారీకి ప్రస్తుతం చెల్లిస్తున్న త్రైమాసిక పన్నుకు అదనంగా మరో 26.14 శాతం, పది టైర్ల లారీకి 27.5 శాతం, 12, 14 టైర్ల లారీలకు 28 శాతం వరకు పెంచేందుకు, కాంట్రాక్టు క్యారియర్ బస్సులపై సీటుకు రూ.250 వరకు పెంచేందుకు ఇటీవల ప్రభుత్వం ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇది అమలులోకి వస్తే జిల్లాలో ఇటు సరకు రవాణా, అటు ప్రజారవాణా వాహనాలపై ఏటా సుమారు రూ.20 కోట్ల వరకు అదనపు భారం పడుతుందని రవాణా వాహన యాజమాన్య సంఘాల నాయకులు చెబుతున్నారు. జిల్లా పరిధిలో అన్ని రకాల వాహనాలు కలిపి 4.58 లక్షలు ఉండగా వీటిలో సరకు, ప్రయాణికుల రవాణా వాహనాలు 59,023 ఉన్నట్లు రవాణా అధికారులు చెబుతున్నారు. గతంలో అన్ని వాహనాలకు హరిత పన్ను రూ.200 ఉండేది. గతేడాది ప్రభుత్వం దీనిని భారీగా పెంచేసింది. సామర్థ్యం, వాహన కాలపరిమితికి అనుగుణంగా వివిధ రవాణా వాహనాలకు కనిష్ఠంగా రూ.వెయ్యి నుంచి గరిష్ఠంగా రూ.20



వేల వరకు పెంచేయడం, ఫిట్‌సెస్ ఛార్జీలు కూడా గతంలో కంటే పెంచడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా లారీల నిర్వహణ మరింత భారంగా మారిందంటూ వాటి యజమానులు గగ్గోలు పెడుతున్నారు. నెలలో రెండు, మూడు కిరాయిలు దొరకడమే కష్టమవుతున్న తరుణంలో పెరిగిన వాహన పన్నులు చెల్లించడానికి సతమతమవుతున్నట్లు చెబుతున్నారు. ఒక్కో వాహనానికి ఏటా వివిధ పన్నులు, పర్మిట్ల రుసుముల రూపేణా రూ.లక్షకు పైగానే ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తోందని, వీటితోపాటు బీమా, వాహన మరమ్మతులకు మరో రూ.1.50 లక్షల వరకు అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైవర్, క్లీనర్ వేతనాలు, ఫైనాన్స్ వాయిదాలు చెల్లించే సరికి లారీ ఓనర్‌కు మిగిలేది ఏమీ లేకపోగా అప్పులు చేయాల్సి పరిస్థితి ఉందని చెబుతున్నారు.

# ఎస్సీ, ఎస్టీలపై అక్రమ కేసులు రద్దు చేస్తాం:లోకేశ్

పెనుమూరు,: శ్రీరంగరాజపురం మండలంలోని పుల్లూరు పంచాయతీ కాపుకండ్రిగలో లోకేశ్ దళితులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తిరుమలలో జరిగిన ఓ కార్యక్రమంలో అగ్రవర్ణాల వారు కుర్చీల్లో కూర్చుంటే ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చేతులు కట్టుకొని వెనుక వరుసలో నిల్చోవడం దారుణమన్నారు. నియోజకవర్గ పరిధి ఓ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి, దళిత మహిళ వైకాపా నేతల అవినీతిని ప్రశ్నిస్తే, ఆమె ఓ గదిలో దుస్తులు మార్చుకుంటుంటే రహస్యంగా సెల్‌లో చిత్రీకరించి వైకాపా నేతలు వేదింపులకు గురిచేసినట్లు ఆరోపించారు. ముఖాముఖిలో పలువురు అడిగిన ప్రశ్నలకు లోకేశ్ సమాధానమిచ్చారు. 'చంద్రబాబు సీఎం అయ్యాక ఎస్సీ, ఎస్టీ నిధులు ఏ శాఖకు మళ్లించం. పూర్తిగా వారికే కేటాయిస్తాం. ఎస్సీ, ఎస్టీలపై ప్రస్తుత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు తొలగిస్తాం. వారిపై దాడుల నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటాం. తెదేపా ప్రభుత్వ హయాంలో పక్కా ఇళ్ల బకాయిలన్నీ విడుదల చేస్తాం. పెండింగ్ బిల్లులు ఇవ్వలేని నారాయణస్వామి పదవికి రాజీనామా చేయాలి. అంబేడ్కర్ విదేశీ విద్యా విధానాన్ని పక్కాగా అమలు చేస్తాం. ఎస్సీలు ఉన్నత చదువులు చదివేలా చేసి వారు దేశ, విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలు చేసేలా కృషి




చేస్తాం. భూమిలేని ప్రతి ఎస్సీకి భూ పంపిణీ చేస్తాం. ప్రభుత్వ భూమి లేకపోతే కొనుగోలు చేస్తాం. పేద ఎస్సీల గృహాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాం' అని లోకేశ్ తెలిపారు.

# మారనున్న అంగన్‌వాడీల ముఖచిత్రం



కాకినాడ: ఐసీడీఎస్ ప్రాజెక్టులను పునర్‌వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శాసనసభ నియోజకవర్గాల ప్రాతిపదికన తీసుకుని వాటి పరిధిలోని మున్సిపాలిటీలు, మండలాల్లో గల అంగన్‌వాడీ కేంద్రాలను చేర్చారు. దీంతో అంగన్‌వాడీ ప్రాజెక్టుల ముఖచిత్రాలు మారనున్నాయి. సీడీపీవోలకు సంబంధించి ఇంకా స్పష్టత రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది పార్లమెంట్ స్థానాలను ఆధారంగా చేసుకుని జిల్లాలను ఏర్పాటుచేసింది. దీనిలో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్టులు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయా జిల్లాల్లో చేర్చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 28 ప్రాజెక్టులు, 5,546 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండేవి. పునర్‌వ్యవస్థీకరణతో ఆ ప్రాజెక్టుల సంఖ్య 23, అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య 5,268కి తగ్గింది. నూతన జిల్లాల ఏర్పాటుతో ఏ జిల్లాలకు ఆయా ప్రాజెక్టులను విభజించారు. ఈ మేరకు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర జారీ చేసిన ఉత్తర్వులు జిల్లాకు చేరాయి.

# డ్రోన్లతో.. సస్యరక్షణకు సాంకేతికత




అమలాపురం:వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మరింత సమర్థంగా.. సులభంగా రసాయనాలు పిచికారీ చేయడానికి ప్రత్యేక డ్రోన్లు అందుబాటులోకి వచ్చాయి. వీటితో ఇతర వాణిజ్యపంటలకు మందులు పిచికారీ చేయడానికి అనుకూలంగా ఉండటంతోపాటు సమయం, వ్యయం ఆదా కావడంతో రైతన్నలు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతు బృందాలకు రాయితీపై డ్రోన్లు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇవి కస్టమ్ హైరింగ్ సెంటర్(సీహెచ్‌సీ) బృందాలకు 40శాతం రాయితీపై అందిస్తారు. వీటి ధర సగటున రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉండవచ్చని అధికారులుఅంటున్నారు. జిల్లావ్యాప్తంగా ఒక్కో మండలంలో మూడు రైతు బృందాలకు వీటిని ఇవ్వనున్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతి మండలానికి మూడు ఆర్బీకేల పరిధిలో మూడు రైతు బృందాలకు 40 శాతం రాయితీతో ఇస్తారు. అయిదుగురు రైతుల బృందంలో ఒకరు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైఉండాలి. డీజీసీఏ నిబంధనల ప్రకారం డ్రోన్ ఆపరేట్ చేసే వ్యక్తికి కచ్చితంగా పాస్‌పోర్టు ఉండాలి. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం అర్హతలు నిర్ణయించింది. డ్రోన్ కొనుగోలుకు అయ్యే వ్యయాన్ని బ్యాంకు ద్వారా రుణం తీసుకోవాలి. రైతు వాటాతో కలిపి మొత్తం సొమ్ము చెల్లించిన తరువాత డ్రోన్ కొనుగోలు చేస్తారు. అనంతరం ప్రభుత్వం అందించే రాయితీ రైతుల బ్యాంకు ఖాతాకు జమవుతుంది. ఆర్బీకేల్లో ఎంపిక చేసిన బృందాల్లో ఒకరికి ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 12 రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇస్తారు. శిక్షణ పొందిన రైతు తర్వాత అదే బృందంలో కొనసాగేలా బృందంలో మిగిలిన రైతులతో ఒప్పందం ఉంటుంది. మండలంలో ప్రతి రైతుకు ఈ డ్రోన్ సేవలందించేలా నిబంధనలు రూపొందించారు. అందరికీ అద్దె ప్రాతిపదికన అందుబాటులో ఉండేలా అధికారులు పర్యవేక్షిస్తారు. డ్రోన్ల ద్వారా పిచికారీ వేగంగా, సులభంగా పూర్తవుతుంది. ఎకరా విస్తీర్ణంలో పురుగు మందు పిచికారి చేయడానికి 8 నిమిషాల సమయం సరిపోతుంది. సాధారణ పిచికారీతో పోలిస్తే 30శాతం వరకు పురుగుమందు ఆదా అవుతుంది. నేలలో తేమ ఎక్కువగా ఉన్నా.. వాతావరణం ప్రతికూలంగా ఉన్నా, డ్రోన్లతో పిచికారీకి ఇబ్బందులు ఉండవు. సాధారణ స్ప్రేయర్లతో చల్లే క్రమంలో అన్ని మొక్కలపై సక్రమంగా పడకపోవడం, గాలికి కొంత నేలపైపడి వృథా కావడం జరుగుతాయి. డ్రోన్ల ద్వారా రసాయనాలు పంటలపై చల్లడం వల్ల మొక్కలపై పడటంతో వృథా కాకుండా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. పంటలపై కావాల్సిన ఎత్తునుంచి పిచికారీ చేసే వెసులుబాటు ఉంటుంది. ఏ పంటకు ఏ దశలో ఎంత మోతాదులో రసాయనండ్రోన్ల ద్వారా పిచికారీ చేయాలో నేర్పించనున్నారు. ఇప్పటికే పలు మండలాల్లో ప్రైవేటు డ్రోన్లఆపరేటర్లు అద్దె విధానంలో సేవలందిస్తున్నారు. అధిక వర్షాలు పడి మనుషులు చేలల్లోకి వెళ్లలేని స్థితిలోకూడా డ్రోన్ల ద్వారా ఇప్పటివరకు చేలల్లో చీడపీడలకు తీవ్రత ఆధారంగా సాధారణ, ప్రమాదకర రసాయనాలు చేతిపంపులతో చల్లుతూవస్తున్నారు. ఆ క్రమంలో జాగ్రత్తలు తీసుకోకుండా రసాయనాలు పిచికారి చేయడంతో వాసన పడక అస్వస్థతకు గురికావడం, వాంతులు కావడం, కళ్లు తిరిగి పడిపోవడం వంటి ఇబ్బందులకు గురయ్యేవారు. డ్రోన్లు అందుబాటులోకి వస్తే ఆ పరిస్థితి ఉండదు. ఎంపికవ్యవసాయంలో యాంత్రీకరణ ప్రాధాన్యం పెంచాలనే ఉద్దేశంతోనే డ్రోన్లను వినియోగంలోకి తీసుకువస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతి మండలానికి మూడు చొప్పున అందిస్తారు. వీటికి రైతు బృందాల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. ఆసక్తి ఉన్నవారు సంబంధిత మండల వ్యవసాయాధికారులను సంప్రదించాలి. వీరికి 40శాతం రాయితీపై అందిస్తారు. బృందంలో అగ్రికల్చరల్ బీఎస్సీ చదివిన అభ్యర్థి ఉంటే ఆ బృందానికి 50 శాతం రాయితీ వస్తుంది.

# శిశు సంక్షేమంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు

తాడిపత్రి:శిశుసంక్షేమ శాఖలో పనిచేసే ఉద్యోగులు ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చర్యలు తప్పవని ఐసీడీఎస్ రాష్ట్ర డైరెక్టర్ సిరి పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలోని జూటూరు కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం అందుతుందా లేదా, ప్రీస్కూల్ విద్యను నేర్పిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీలకు వచ్చే చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, సీడీపీవో సాజిదాబేగం, తహసీల్దార్ మునివేలు తదితర సిబ్బంది పాల్గొన్నారు. నాణ్యతలేని పౌష్టికాహారాన్ని అందిస్తే కఠిన చర్యలు తప్పవని సిరి హెచ్చరించారు. పెద్దపప్పూరు మండలంలోని వరదాయపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రానికి ఈ నెల పాలు అందలేదని గుర్తించారు.

# కుప్పలపై 10,500 టన్నుల ధాన్యం

కాకినాడ: జిల్లాలోని మెట్ట ప్రాంత మండలాల్లో వరి కుప్పలపై 10,500 టన్నుల ధాన్యం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. త్వరగా నూర్పులు చేయకపోతే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరకు సేకరించే అవకాశం ఉండదని వారు చెబుతున్నారు. కోటనందూరు, తుని, తొండంగి, శంఖవరం, రౌతులపూడి, ప్రత్తిపాడు, జగ్గంపేట, గొల్లప్రోలు మండలాల్లోని వరి కుప్పలను రైతు భరోసా కేంద్రాలతో ట్యాపింగ్ చేశారు. ఖరీఫ్ కోతల అనంతరం కుప్పలు వేసి, ఆ పొలాల్లో అపరాలు సాగు చేశారు. ఈ పంట చేతికొస్తేగానీ వరి కుప్పలు నూర్చే అవకాశం లేదు. ప్రస్తుతం ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. రోజూ 400 టన్నుల వరకే ధాన్యం సేకరణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను మూసివేసే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కుప్పలపై ఉన్న ధాన్యం నూర్పులు జరిగే వరకు వీటిని కొనసాగించాలని కాకినాడ జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారులు రాష్ట్రస్థాయి అధికారులకు లేఖ పంపారు. మార్చి ఆఖరు వరకు వీటిని కొనసాగించే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. అనుమతి రాకపోతే కుప్పలపై ఉన్న ధాన్యాన్ని ఆర్బీకేల ద్వారా కనీస మద్దతు ధరకు సేకరించే వీలుండదు. ఇప్పటికే బహిరంగ మార్కెట్‌లో మిల్లర్లు ధాన్యాన్ని కొనడం లేదు. మార్చి తరువాత కుప్పలపై ఉన్న ధాన్యాన్ని నూర్పు చేసినా, కొనేవారు లేకపోతే రైతులకు ఇబ్బందులు తప్పవు. గతేడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకుని త్వరగా నూర్పులు చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. సీజన్ల వారీగా పంటను ఈ-క్రాప్‌లో నమోదు చేస్తున్నారు. దీని ప్రకారం ధాన్యం పోర్టల్ పనిచేస్తోంది. గతేడాది ఖరీఫ్‌లో పండిన ధాన్యాన్ని సీజన్ తరువాత రబీలో ఉత్పత్తయిన ధాన్యంతో ఆర్బీకేల ద్వారా కొన్నారు. వీటికి ఎఫ్‌టీవోలు జారీ చేశారు. సీజన్ మారిపోయిన నేపథ్యంలో వీటిని తప్పుడు ఎఫ్‌టీవోలుగా పరిగణించారు. అప్పట్లో ఈ విధంగా ధాన్యం అమ్మిన రైతులు కొందరు నష్టపోయారు. ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా మేల్కొనాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఖరీఫ్ కొనుగోలు కేంద్రాలను మరిన్ని రోజులు నిర్వహిస్తేనే రైతులకు మేలు జరుగుతుంది. లేకపోతే కుప్పలపై ఉన్న 10,500 టన్నుల ధాన్యం కొనుగోళ్లు అగమ్యగోచరంగా మారే ప్రమాదముంది. దీనిపై పూర్తిస్థాయిలో కసరత్తు చేసి, తమకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. ధాన్యం సొమ్ముల విడుదలలో మళ్లీ జాప్యం చోటుచేసుకుంటోంది. జనవరి ఆఖరు వరకు



ధాన్యం సేకరించిన 21 రోజుల గడువు తరువాత రైతుల ఖాతాలకు సొమ్ములు జమ చేశారు. ప్రస్తుతం సొమ్ముల విడుదల మందగించాయి. గడువు ముగిసినా వీటిని చెల్లించడం లేదు. కాకినాడ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు నవంబరు 10 నుంచి ధాన్యం సేకరణ మొదలుపెట్టారు. మంగళవారం నాటికి 53,088 మంది రైతుల నుంచి 2,56,751 టన్నుల ధాన్యాన్ని 254 ఆర్బీకేల ద్వారా కొన్నారు. వీటికి రూ.523 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటికి రూ.471 కోట్లు జమ చేశారు. ఇంకా రూ.52 కోట్లు రైతులకు ఇవ్వాలి. కొన్నిరోజులుగా చెల్లింపులు నిలిచిపోయాయి. ఖరీఫ్ సాగు చేసిన రైతులు పెట్టుబడికి డబ్బుల్లేక, ధాన్యం సొమ్ముల కోసం నిరీక్షిస్తున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**